# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక : 279 | హైదరాబాద్ | మంగళవారం 25 - 02 - 2025 | పేజీలు - 6 | వెల.4/-


- ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లోనే 8 మంది కార్మికులు..
- అడుగడుగునా అవరోధాలు.. ముందుకు సాగని సహాయ చర్యలు
- ఉబికివస్తున్న బురద.. రెస్క్యూకు ఆటంకం
- నేవీ, ఆర్మీ సహా శ్రమిస్తున్న 9 బృందాలు
- ఫోన్లు ఆన్‌లో ఉన్నాయన్న ప్రభుత్వ వర్గాలు
- ప్రమాదస్థలానికి ర్యాట్ మైనర్స్ టీమ్ రాక
- వర్టికల్ డ్రిల్లింగ్ ప్రతిపాదనకు ఇంజినీర్ల స్వస్తి
- ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చోపచర్చలు
- సహచరుల కోసం కార్మికుల ఎదురుచూపులు



# మూడ్రోజులైనా తెలియని జాడ

చుట్టూ చిమ్మచీకటి.. ఆవరించిన నిశ్శబ్దం.. పైనుంచి పడుతున్న మట్టి.. పెరుగుతున్న నీటిమట్టం.. అడుగు వేయలేనంతగా బురద.. ఈ భీతావహస్థితిలో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో మట్టి దిబ్బల 8 ప్రాణాలు! వాటికోసం ప్రయత్నిస్తున్న బృందాలు!72 గంటలైంది! ఆ కార్మికుల జాడ లేదు. ప్రమాద స్థలాన్నీ కనుగొనడం సాధ్యపడటం లేదు. ఫోన్లు రింగ్ అవుతున్నాయంటూ వచ్చిన వార్తలతో బతికుంటారనే ఆశ కలిగినా.. వారినుంచి స్పందన లేకపోవడంతో మళ్లీ నైరాశ్యం అలుముకున్నది. గాలి కూడా ఆడని పరిస్థితుల్లో మృత్యువుతో పోరాడుతున్న వారిని కాపాడేందుకు రెస్క్యూ బృందాలు శ్రమిస్తున్నాయి.

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో చిక్కుకున్న 8 మందిని రక్షించేందుకు మూడోరోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది. సోమవారం తాజాగా విశాఖపట్నం నుంచి నేవీ బృందం, ఐఐటీ చెన్నైకి చెందిన నిపుణులు, ఢిల్లీకి చెందిన ర్యాట్ మైనర్స్, గరుడ టీంతో పాటు తొమ్మిది రెస్క్యూ బృందాలు రేయింబవళ్లు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ముందుగా అనుకున్న విధంగా వర్టికల్ డ్రిల్లింగ్ ప్రతిపాదనకు స్వస్తి పలికారు. దెబ్బతిన్న కన్వర్‌కు మరమ్మతులు ప్రారంభించారు. సొరంగం నుంచి ఉబికి వస్తున్న నీరు, బురద సహాయక చర్యలకు తీవ్ర ఆటంకంగా మారాయి. ఫలితంగా లోపలికి రెస్క్యూ బృందం వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.

వీటన్నింటినీ అధిగమించి మద్రాస్ ఐఐటీ నిపుణులు తీసుకొచ్చిన ప్రోబ్ కెమెరాలతో పాటు.. అత్యాధునిక టెక్నాలజీతోపాటు హై రిజల్యూషన్ కలిగిన ఆక్వా ఐ కెమెరాలను లోపలికి పంపించారు. డ్రోన్ కెమెరాలను ఉపయోగించినా ఫలితం కనిపించలేదు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి ఒక బృందం వెళ్లినా.. అక్కడ బురద, నీళ్లు మిషనరీ వల్ల తిరిగి వెనక్కి వచ్చారు. ఏ సమయంలోనైనా లోపలున్నవారిని గుర్తించే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ఐదు అంబులెన్స్‌లను, డాక్టర్ల బృందాన్ని సిద్ధంగా ఉంచింది. హై రిజల్యూషన్ రిమోట్ కెమెరాలను పంపించి ఘటనా స్థలం మొత్తం రికార్డింగ్ చేయిస్తున్నారు. ఆర్మీ, ఎన్‌డీఆర్‌ఎఫ్ టీంలతోపాటు మిగతా బృందాలు నిర్విరామంగా సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ చీఫ్ కమిషనర్ అరవింద్ కుమార్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, నాగర్‌కర్నూల్ కలెక్టర్ సంతోశ్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్‌తో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు.



## ఆటవిక రాజ్యం తెచ్చినోళ్లు మన నమ్మకాలను గౌరవిస్తారా...?

- కుంభమేళాపై లాలూవి అసభ్యకరమైన వ్యాఖ్యలు
- పశువుల దాణా మెక్కినోళ్లు రైతుల గురించి ఆలోచిస్తారా?
- ప్రధాని నరేంద్ర మోదీ విమర్శ
- 'పీఎం కిసాన్' నిధుల విడుదల
- కుంభమేళాను విమర్శించే వారు రాబందులు, పందులు
- యూపీ సీఎం యోగి వ్యాఖ్య

## పాక్‌లో విదేశీయుల కిడ్నాపనకు ఉగ్ర యత్నాలు



**చాంపియన్స్ ట్రోఫీ వేళ పాక్ ఇంటెలిజెన్స్ హెచ్చరికలు**

పాకిస్థాన్ వేదికగా జరుగుతున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను వీక్షించేందుకు వచ్చే విదేశీ పర్యాటకులకు ఉగ్రవాదుల నుంచి ముప్పు పొంచి ఉందని ఆ దేశ ఇంటెలిజెన్స్ విభాగం హెచ్చరించింది. ఇస్లామిక్ స్టేట్ ఖొరాసాన్ ప్రావిన్స్ (ఐఎసకేపీ) సంస్థ విదేశీ అతిథులను కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసే ప్రమాదముందని వెల్లడించింది. ముఖ్యంగా చైనీయులు, అరబ్ జాతీయులను లక్ష్యంగా చేసుకోవచ్చని తెలిపింది. ఐఎసకేపీకి చెందిన వ్యక్తులు నగర శివార్లలో ఇళ్లను అద్దెకు తీసుకుని... సీసీ కెమెరాలు లేని ప్రాంతాల్లో రిక్షా, బైకులు మాత్రమే వెళ్లే చోట విదేశీయుల కిడ్నాపలకు ప్లాన్ చేస్తున్నారని పేర్కొంది. ఇటు అఫ్గనిస్థాన్ నిఘా విభాగం (జీడీఐ) కూడా ఐఎసకేపీ దాడులు తెగబడే ప్రమాదముందని అధికారులను అప్రమత్తం చేసింది.

## జమిలి ఎన్నికలు అప్రజాస్వామికం కాదు!



• జేపీసీకి చెప్పిన కేంద్ర న్యాయ శాఖ

న్యూఢిల్లీ : లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడం అప్రజాస్వామికం కాదని, దీనివల్ల సమాఖ్య వ్యవస్థకు ఎటువంటి హాని జరగదని కేంద్ర న్యాయ శాఖ తెలిపింది. 'ఒక దేశం-ఒకేసారి ఎన్నికలు' కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లులను సంయుక్త పార్లమెంటరీ సంఘం పరిశీలిస్తున్న సంగతి తెలిసిందే. విశ్వసనీయ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, ఈ సంఘం సభ్యుల ప్రశ్నలకు ఈ మంత్రిత్వ శాఖలోని లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్ స్పందించింది.

## కేసీఆర్ చీకట్లో మీ కాళ్లు పట్టుకున్నందుకేనా..?

- అందుకే కేసీఆర్, కేటీఆర్‌కు బీజేపీ రక్షణ
- వారిని కాపాడుతున్నది కిషన్‌రెడ్డి, సంజయే
- ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును
- అమెరికా నుంచి ఎందుకు రప్పించట్లేదు
- ఫామ్‌హౌసలోంచి సర్కార్‌పై కేసీఆర్ కుట్రలు
- కేసీఆర్, కేటీఆర్, కవిత ఎవరికి ఓటేస్తారు?
- కాంగ్రెసను ఓడించాలని అనడంలో మతలబేంటి?
- మేం కులగణన చేపడితే.. బీజేపీ కుట్రలు
- పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్‌రెడ్డి



ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టు కాకుండా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లే కాపాడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ కేసులో నిందితులైన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు అమెరికాకు పారిపోతే.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కి ఇది సాధ్యం కావడంలేదా? అని ఎద్దేవా చేశారు. ఆ ఇద్దరిని రాష్ట్రానికి తీసుకువచ్చిన 48 గంటల్లోనే తాము బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తామని ప్రకటించారు. "కేసీఆర్ ఢిల్లీకి వచ్చి చీకట్లో మీ కాళ్లు పట్టుకున్నందునే వారిని అమెరికా నుంచి రప్పించడంలేదు" అని సీఎం ఆరోపించారు. బండి సంజయ్ ఇప్పటికైనా ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును తెచ్చి తమకు అప్పగించాలన్నారు.

## స్టడీ, వర్క్ వీసాలపై కెనడా కొత్త రూల్స్

**వీసాల రద్దు అధికారాలు బోర్డర్ అధికారులకు భారతీయులపై ప్రభావం**




న్యూఢిల్లీ : కెనడా ప్రభుత్వం వలసదారుల నిబంధనల్లో భారీ మార్పులు తీసుకొచ్చింది. ఇమ్మిగ్రేషన్ అండ్ రెఫ్యూజీ ప్రొటెక్షన్ రెగ్యులేషన్స్ పేరుతో రూపొందించిన ఈ నిబంధనలు జనవరి 31 నుంచి అమల్లోకి వచ్చాయి. వీటి ద్వారా బోర్డర్ అధికారులకు మరిన్ని అధికారాలు లభించాయి. ఎలక్ట్రానిక్ ట్రావెల్ ఆథరైజేషన్స్ (ఈటీఏ), టెంపరరీ రెసిడెంట్ వీసా (టీఆర్‌వీ) వంటి డాక్యుమెంట్లను రద్దు చేసే అధికారం అధికారులకు ఉంటుంది

## ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు తగిన వాటాను ఇవ్వాలి:మందకృష్ణ మాదిగ




**తిరుమలగిరి ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీం అత్తర్ నివేదిక ప్రకారం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణలో శాస్త్రీయత, హేతుబద్ధత పూర్తిగా లోపించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. అందువల్లనే అన్నికులాల్లో అసంతృప్తి నెలకొంది కనుక అందరికీ న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సోమవారం సికింద్రాబాద్ డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను మాలలు మినహా ఎస్సీలలో మిగతా 58 కులాలు కోరుతున్నాయని అన్నారు. లక్షల డప్పుల ఉద్యమ ప్రభావంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ఆగమేఘాల మీద శాసనసభలో ఆమోదించిందని అన్నారు. అయితే జస్టిస్ షమీమ్ అక్తర్ రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో ఏ మాత్రం శాస్త్రీయత, హేతుబద్ధత పాటించలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నివేదికను పూర్తిగా అధ్యయనం చేయకుండానే ఆమోదించిందని అన్నారు.

## మూడ్రోజులైనా

# తెలియని జాడ

**ఆక్వా ఐ.. ఫ్లెక్సీ ప్రోబ్ పరికరాలపైనే ఆశలు**

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్నవారిని రక్షించేందుకు అత్యాధునిక పరికరాలను వా డుతున్నారు. మద్రాస్ ఐఐటీకి చెందిన సాంకేతిక నిపుణుల సహకారంతో రెస్క్యూ ఆపరేషన్ చేయనున్నారు. ఐఐటీ నిపుణులు ప్రత్యేకంగా తీసుకువచ్చిన ఆక్వా ఐ కెమెరా హై రిజల్యూషన్‌తో కూడినది. ఇది నీటిలో సుమారు 50 మీటర్ల చుట్టుపక్కల ఉన్న వాటిని గుర్తిస్తుంది. బురదలో ఏ చిన్న వస్తువు ఉన్నా రికార్డ్ చేస్తుంది. ఈ కెమెరాతో లోపల చిక్కుకున్నవారి పరిస్థితిని తెలుసుకోవడంతోపాటు%ా% ఆ తర్వాత రెస్క్యూ ఆపరేషన్‌కు ఇది తోడ్పడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

**రిమోట్ కెమెరాలతో నిఘా**

ప్రోబ్ కెమెరా లోపలికి పంపించి ఆ చిత్రాల ఆధారంగా ఏం చేయాలన్న దానిపై నిపుణులు ఇచ్చిన సూచనలను పాటించి రెస్క్యూ చేసే అవకాశం ఉంది. మరోవైపు హై రిజల్యూషన్ కలిగిన కెమెరాలను కూడా పంపిస్తున్నారు.

**విమర్శలతో వేగంగా సహాయక చర్యలు**

ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వస్తుండటంతో ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సహాయక చర్యలను ముమ్మరం చేసింది. దాదాపు మూడ్రోజుల తర్వాత మేల్కొన్న సర్కారు అందుబాటులో ఉన్న ఇతర చోట్ల జరిగిన ప్రమాదాలను గుర్తించి విజయవంతం చేసిన బృందాలను రప్పిస్తున్నది. ముందుగా ఖర్చుకు వెనకాడినా ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ సింగరేణితో ఫలితం లేదని భావించి ఇతర నిపుణులను రంగంలో దించాలని నిర్ణయం తీసుకున్నారు. అన్ని బృందాలను సమన్వయం చేస్తూ ముందుకుసాగితే చిక్కుకున్నవారిని రక్షించడంతోపాటు.. సొరంగ మార్గంలో షియర్ జోన్‌ను గుర్తించి ముందుకు వెళ్లొచ్చని నిర్ణయానికి వచ్చారు.

**రంగంలోకి నేవీ బృందం**

సొరంగంలో నీరు, బురద ఎక్కువగా ఉండడంతో వాటిని అధిగమించాలంటే నేవీ బృందంతోనే సాధ్యమవుతుందని భావించి విశాఖపట్నం నుంచి హుటాహుటిన వారిని రప్పించారు. ఈ బృందం రంగంలో దిగడంతో పరిస్థితి ఆశాజనకంగా ఉంటుందని భావిస్తున్నారు. 14 నుంచి 11వ కిలోమీటర్ల వరకు లోకో రైలు పట్టాలు మునిగిపోయాయి. ఆదివారం 13 కిలోమీటర్ల లోపలికి చేరుకున్న రెస్క్యూ బృందం సోమవారం 11 కిలోమీటర్ల వరకు మాత్రమే వెళ్లగలిగింది.

**గంట గంటకూ సమీక్ష..**

విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ గంటగంటకూ సమీక్ష నిర్వహిస్తున్నారు. బృందాలు ఏడుసార్లు టన్నెల్‌లో తనిఖీలు నిర్వహించినట్టు మీడియాకు వివరించారు. ఉత్తరాఖండ్‌లో జరిగిన విపత్తులలో ఈ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌ను సమర్థంగా నిర్వహించాయని తెలిపారు. కాగా, టన్నెల్‌లో సహాయ చర్యలను పర్యవేక్షించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సాయంత్రం జేపీ కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

**ఢిల్లీ నుంచి ర్యాట్ మైనర్స్ టీం**

ఉత్తరాఖండ్‌లో జరిగిన ప్రమాదంలో ర్యాట్ మైనర్స్ టీం దాదాపు 41 మందిని రక్షించింది. 14 మంది ర్యాట్ (ర్యాట్ హోల్ టీమ్)మైనర్స్‌ను కూడా సహాయక చర్యల్లో ఉపయోగిస్తున్నారు. వీరితోపాటు టన్నెల్‌లో ఉన్నవారి ఆచూకీ తెలుసుకొనేందుకు స్నిఫర్ డాగ్స్‌లను రప్పించారు. అయితే, నీరు ఉన్నందున అవి లోపలికి వెళ్లలేకపోయాయి. ఇప్పటికే ద్యామేజీ అయిన కన్వేయర్ బెల్ట్‌కు మరమ్మతులు చేపట్టారు. కాగా, టన్నెల్ లోపలికి పై నుంచి రంధ్రం చేసి లోపలికి వెళ్లాలన్న (వర్టికల్ డ్రిల్లింగ్) ప్రతిపాదనను తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో 5 గ్యాస్ కట్టింగ్ మిషన్లు రేయింబవళ్లు పని చేస్తున్నాయి.

**ఫోన్ సిగ్నల్ దొరికినా కానరాని ఆచూకీ..**

సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిలో కొంతమంది ఫోన్లు ఇంకా రింగ్ అవుతున్నాయని.. కానీ, రెస్పాన్స్ లేదని ఉన్నతాధికారులు అంటున్నారు. కాసేపటికి ఒకరిద్దరి ఫోన్లు స్విచ్ ఆఫ్‌గా వచ్చాయని వివరించారు. అయితే ఫోన్ రింగ్ ఆధారంగా లొకేషన్ ట్రేస్ చేస్తే దోమలపెంట సమీపంలో చూపిస్తుందని.. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కచ్చితమైన లొకేషన్ గుర్తించేందుకు కూడా ప్రయత్నిస్తున్నామని ఉన్నతాధికారులు ప్రకటించారు. మొత్తంగా రెస్క్యూ ఆపరేషన్ గంటగంటకు ఉత్కంఠను రేపుతున్నది.

**బాధితులకు భరోసా**

సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కుటుంబ సభ్యులకు ఎట్టకేలకు అధికారులు సమాచారం అందించారు. వారిని బయటికి తీసేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. చిక్కుకున్నవారిలో కొందరి కుటుంబ సభ్యులు దోమలపెంటకు చేరుకున్నారు. పరిస్థితులను జిల్లా కలెక్టర్ సంతోశ్ వారికి వివరించారు. తోటి కార్మికులను మీడియాకు దూరంగా ఉంచడం పలు అనుమానాలకు తావిస్తున్నది.

**మీడియాకు నో ఎంట్రీ**

ఈ ప్రమాదంపై తెలుగు మీడియాతో పాటు జాతీయ మీడియా కూడా ఫోకస్ పెట్టింది. ఈ ఘటనను జాతీయ మీడియా ప్రముఖంగా ప్ర స్తావిస్తున్నది. అయితే మీడియా అడుగుతున్న ప్రశ్నలకు ఇటు మంత్రులు కాని.. అటు అధికార యంత్రాంగం కాని సరైన సమాధానాలు ఇవ్వడం లేదు. ఒక దశలో ప్రభుత్వం ఖర్చుకు వెనకాడుతున్నదని ఉన్నతాధికారులు మీడియా ముందు వాపోగా.. ఇది గమనించిన సర్కారు మీడియాను దూరం పెట్టాలని నిర్ణయించింది. మంగళవారం నుంచి మీడియాను పనులు చేపడుతున్న కాంట్రాక్టు కంపెనీ క్యాంపు కార్యాలయం వరకే అనుమతించనున్నారు. అక్కడే మీడియాకు బ్రీఫ్ చేస్తారని సమాచారం.

## ఆటవిక రాజ్యం తెచ్చినోళ్లు మన నమ్మకాలను గౌరవిస్తారా...?

మహా కుంభమేళాపై ఆర్జేడీ అధినేత లాలూ 'అసభ్యకరమైన' వ్యాఖ్యలు చేశారని ప్రధాని మోదీ మండిపడ్డారు. బిహార్‌లో 'ఆటవిక రాజ్యాన్ని' తెచ్చినోళ్లు కుంభమేళా గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని భాగల్పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మోదీ, లాలూపై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత ఐక్యతను కుంభమేళా వేడుక నిదర్శనం అని.. ఐరోపా జనాభాకు మించి ప్రయాగ్‌రాజ్‌లో భక్తులు పుణ్యస్నానాలు చేశారని, బిహార్ నుంచీ పెద్ద సంఖ్యలో భక్తులు కుంభమేళాకు వచ్చారన్నారు. అయితే 'ఆటవిక రాజ్యం వాళ్లు' మన సంస్కృతి, వారసత్వాలు.. నమ్మకాలను ద్వేషిస్తారని లాలూ పేరును ప్రస్తావించకుండా విమర్శలు గుప్పించారు. ఇలాంటి వారు.. అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని కూడా వ్యతిరేకించారని, దీన్ని బిహార్ ప్రజలూ మరిచిపోలేరని పేర్కొన్నారు. ఇటీవల న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు బాధ్యత వహిస్తూ రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజీనామా చేయాలని లాలూ ప్రసాద్ డిమాండ్ చేస్తూ.. "కుంభమేళాతో ఏం ప్రయోజనం? అదో మూర?పు తంతు' అని విమర్శించారు. రైతులు బాగుపడాలనే ఉద్దేశం ఆర్జేడీకి లేదని.. పశువుల దాణాను భోంచేసిన వారికి రైతుల ప్రయోజనం గురించి ఆలోచించే తీరిక ఎక్కడుంటుంది? అని మోదీ ప్రశ్నించారు.

అప్పట్లో ఆర్జేడీ, కాంగ్రెస్ కలిసి బిహార్‌లో అధికారాన్ని వెలగబెట్టడం ద్వారా ఆ రాష్ట్రాన్ని నాశనం చేశాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమం సందర్భంగా పీఎం-కిసాన్ కింద రైతుల ఖాతాల్లో 19వ విడత పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు మోదీ ప్రకటించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులకు ఎన్డీయే ప్రభుత్వం ఎంతో చేసిందని.. కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద దేశవ్యాప్తంగా 9.8కోట్ల మంది రైతుల ఖాతాల్లో 19వ విడత పెట్టుబడి సాయం కోసం రూ.22వేల కోట్లు వేశామని ప్రధాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాని 40 నిమిషాలు మాట్లాడారు. ప్రసంగం ప్రారంభించే ముందు ఆయన్ను తామరగింజలతో తయారు చేసిన దండతో సన్మానించారు. తామరగింజలు మంచి ఆహారం అని, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో తాను తామరగింజలను దాదాపు రోజూ ఆహారంలో తీసుకుంటానని మోదీ చెప్పారు. బిహార్‌లో తామరగింజల ఉత్పత్తి బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించామని, తామరగింజలకు ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్ ఉందన్నారు.

**క్షమించండి.. అందుకే ఆలస్యంగా వచ్చా**

ప్ర?ధాని మోదీ సోమవారం మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరుగుతున్న ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సులోనూ పాల్గొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థపై ప్రపంచం ఆశాభావంతో ఉందని.. ఆర్థికరంగంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం అని ప్రపంచ బ్యాంకు చెప్పిందని ప్రధాని అన్నారు. కాగా ఐరాసలో వాతావరణ మార్పులపై పనిచేసే సంస్థ.. భారత్‌ను సౌరశక్తిలో సూపర్‌పవర్‌గా పేర్కొందని చెప్పారు. కాగా ఈ కార్యక్రమానికి 15- 20నిమిషాలు ఆలస్యంగా వచ్చినందుకు సదస్సులోని ప్రతినిధులను మోదీ క్షమాపణలు కోరారు. మధ్యప్రదేశ్‌లో ప్రస్తుతం టెన్త్, ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని.. ఆ పరీక్షలు ప్రారంభమయ్యే సమయం, తాను సదస్సుకు రాజ్‌భవన్ నుంచి బయలుదేరే సమయం ఒకటేకావడంతో తాను ఆలోచించానన్నా రు. తాను నిర్ణీత సమయానికే బయలుదేరితే.. భద్ర త దృష్ట్యా ఏర్పాటుచేసే గ్రీన్ కారిడార్‌తో విద్యార్థులు ఇబ్బందిపడే అవకాశం ఉండేదన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు వెళ్లాక తాను బయలుదేరానన్నారు.

## కేసీఆర్ చీకట్లో మీ కాళ్లు

# పట్టుకున్నందుకేనా..?

ఈ కేసులో జైలుకు పంపించిన రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావుకు పది నెలల తర్వాతే బెయిల్ వచ్చిందని గుర్తు చేశారు. హరీశ్‌రావు కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసులో ఫైళ్లన్నీ తీసుకెళ్లిన ఈడీ అధికారులు.. కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడంలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిజామాబాద్, మంచిర్యాల, కరీంనగర్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో సీఎం పాల్గొని మాట్లాడారు. "ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఢిల్లీ వెళ్లని బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్ ఇప్పుడెందుకు వెళ్తున్నారో, కేంద్ర మంత్రులను ఎందుకు కలుస్తున్నారో అర్థం కావడంలేదా? కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన కేటీఆర్ రాష్ట్రానికి చిల్లిగవ్వయినా తెచ్చారా? తెలంగాణకు నిధులు కావాలంటే మాతో కలిసి రావాలి కదా! మీరిద్దరూ చీకట్లో కలిసేది ఎందుకు? బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చీకట్లో ఒప్పందాలు చేసుకునేందుకే కలుస్తున్నారు" అని రేవంత్ ఆరోపించారు. రాష్ట్రానికి నిధుల కోసం తాము రోజూ పోరాడుతున్నామని, నిధులెలా తేవాలో తమకు తెలుసన్నారు.

**ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం..**

తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, కుట్రలు, కుతంత్రాలు చేసి బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చొని కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను నిలపలేదని, మరి పట్టభద్రులైన కేసీఆర్, కేటీఆర్, కవిత ఎవరికి ఓటేస్తారని ప్రశ్నించారు. పైగా అభ్యర్థిని నిలబెట్టని పార్టీ.. ఎవరికి ఓటు వేయాలో ఎలా చెబుతుందని నిలదీశారు. పోటీ చేయడానికి ఆ పార్టీకి అభ్యర్థులే లేరని ఎద్దేవా చేశారు. పోటీ ఎందుకు చేయడంలేదని, పోటీ చేయని పార్టీకి రాజకీయ పార్టీ అని చెప్పుకొనే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 8 సీట్లలో డిపాజిట్లు కోల్పోతే, అవే సీట్లలో బీజేపీ ఎలా గెలిచిందో ప్రజలకు అర్థం కాదా? అని అన్నారు. పది నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదంటున్న బీఆర్ఎస్ నేతలు.. పదేళ్లలో వారేం చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజులకే పార్లమెంట్ ఎన్నికలు వచ్చాయని, దీంతో ఎన్నికల కోడ్ కారణంగా తమకు 8 నుంచి 9 నెలలు మాత్రమే పరిపాలన చేసే అవకాశం వచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగుల సమస్య పరిష్కారం కాలేదని, తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన పట్టభద్రులకే ఉద్యోగాలు ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఉద్యోగాల భర్తీ చేపట్టినట్టు పేర్కొన్నారు. 10 నెలల కాలంలోనే 55,163 ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. కొత్తగా 17వేల మంది టీచర్లను నియమించామని, 35 వేల మందికి పదోన్నతులు కల్పించామని, 22 వేల మందిని బదిలీ చేశామన్నారు. భార్యాభర్తలు ఒకేచోట పనిచేసే అవకాశం కల్పించామన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు.. ప్రతి నెలా రూ.6500కోట్లు వాయిదాలుగా చెల్లిస్తున్నామని తెలిపారు.

**బీజేపీ జనగణన ఎందుకు చేయలేదు?**

"బీసీ కులగణనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆకాశమంత ఎగిరి దూకుతున్నాడు. తామే బడా బీసీలమని బండి సంజయ్, మోదీ చెబుతున్నారు. అయితే దేశంలో 2021లో బీజేపీ ప్రభుత్వం జనగణన ఎందుకు చేపట్టలేదు?" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. వందేళ్లలో బీసీ కులగణన చేయలేదని, తమ ప్రభుత్వ హయాంలో నెలరోజుల్లోనే చేపట్టి ప్రజల ముందు లెక్కలు పెట్టామని అన్నారు. ప్రభుత్వం కులగణన చేపడితే బీజేపీ నేతలు మాత్రం కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కేంద్రం జనగణనతోపాటే కులగణన చేసి.. తాము చేసిన కులగణన లెక్కలు తప్పని తేలిస్తే ముక్కు నేలకు రాస్తానని సవాల్ చేశారు.మైనారిటీలను బీసీల్లో ఎలా కలుపుతారని బండి సంజయ్ ప్రశ్నిస్తున్నారని, కానీ.. 1960 నుంచే మైనారిటీలు బీసీ రిజర్వేషన్లు పొందుతున్నారని సీఎం తెలిపారు. గుజరాత్‌లో 29 ముస్లిం కులాలు బీసీ రిజర్వేషన్లను అనుభవిస్తున్నాయని, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బిహార్‌లోనూ ముస్లింలు బీసీ రిజర్వేషన్ పొందుతున్నారని పేర్కొన్నారు. అవసరమైతే ఆ రాష్ట్రాలకు నిజనిర్ధారణ కమిటీని పంపిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్ల నుంచి కొట్లాడుతున్నారని సీఎం తెలిపారు. మందకృష్ణ మాదిగకు ప్రధాని మోదీ ముద్దు పెట్టారు తప్ప.. ఎస్సీ వర్గీకరణ లెక్క తేల్చలేదని విమర్శించారు. తాము ఎస్సీ వర్గీకరణకు చట్టం చేశామని గుర్తు చేశారు. హైదరాబాద్ మెట్రో రైల్వే విస్తరణకు అడ్డు పడింది.. అనుమతి ఇవ్వవద్దన్నది కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. మూసీ ప్రక్షాళనకు, రీజినల్ రింగ్ రోడ్డుకు అనుమతులు రాకుండా, నిధులు ఇవ్వకుండా అడ్డుకుంటున్నదీ ఆయనేనన్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకురాని దద్దమ్మ కిషన్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. తెలంగాణ నుంచి ఇద్దరికి(కిషన్‌రెడ్డి, సంజయ్‌కు) మాత్రమే ఉద్యోగాలిచ్చిన బీజేపీకి ఓట్లడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ఆ పార్టీని బండకేసి కొడితే మెట్రో, మూసీ, ట్రిపుల్‌ఆర్ ప్రాజెక్టులు ముందుకు సాగుతాయన్నారు. పట్టభద్రులు బీజేపీని బొంద పెట్టాలని, అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు తగిన వాటాను

## ఇవ్వాలి : మందకృష్ణ మాదిగ

మాదిగల జనాభాను పరిగణనలోకి తీసుకున్నా లేదా వెనుకబాటుతనం ఆధారంగా తీసుకున్నా 12శాతం రిజర్వేషన్లు రావాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారం 3గ్రూప్ లు చేస్తే ఒక గ్రూప్ లో వెనుకబాటుతనం మరొక గ్రూప్ లో జనాభా మరొక గ్రూప్ లో ఏ ఆధారం లేకుండానే రిజర్వేషన్లు కేటాయించి అశాస్త్రీయంగా వర్గీకరణ చేశారని, ఈ తప్పులను లోపాలను సవరించి, అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలని అన్నారు. ముఖ్యమంత్రి మా విజ్ఞప్తి మేరకు కమిషన్ గడువు పొడగించారని, అదే స్ఫూర్తితో అన్ని కులాల ఆకాంక్షల్ని పరిగణలోకి తీసుకుని న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని కేవలం మాదిగల కోసం మాత్రమే నడుపలేదని అన్ని కులాలకు రిజర్వేషన్ ఫలాలు లభించేలా చేయడమే మా లక్ష్యమని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదటి నుండి సామాజిక న్యాయానికి, సమానత్వానికి కట్టుబడి ఉందని దాని ప్రకారమే ఎస్సీ వర్గీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఎస్సీ వర్గీకరణ ఎబిసిడి అనే నాలుగు గ్రూప్ లుగా చేయాలని ప్రస్తుతం గ్రూప్ 3లో నేతకాని, మహర్, మాల దాసరి, హొలీయ దాసరి, మిత్ అయ్యలవార్ మొదలగు కులాలను కొనసాగించి మాలలను గ్రూప్4 లో చేర్చాలని అన్నారు. గ్రూప్1లో నుండి అభివృద్ధి చెందిన కులాలైన మన్నె, పంబాలా కులాలను తొలగించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల కేటాయింపులు, కులాల కూర్పు నిర్దిష్టంగా హేతుబద్ధంగా చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చేసేంత వరకు మాదిగ జాతి అప్రమత్తంగా ఉండాలని,ప్రజల్లోకి అన్ని విషయాలను వివరంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మనకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం మరో పోరాటాన్ని సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అధ్యక్షత వహించగా మాజీ పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేత, బీసీ నేత డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, సయ్యద్ ఇస్మాయిల్, హొలియ దాసరి రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్, సీనియర్ నాయకులు జానకి రామయ్య, వేల్పుల సూరన్న, ఇంజం వెంకటస్వామి, రాగటి సత్యం, బొర్ర బిక్షపతి మాదిగ, ఇటిక శ్రీ కృష్ణ మాదిగ, కళా నేతలు మిట్టపల్లి సురేందర్, మచ్చ దేవేందర్, రామంచ భరత్, హైదరాబాద్ జిల్లా నేతలు టీవి నరసింహా, డప్పు మల్లికార్జున్ మాదిగ, అజిత్ కళ్యాణ్ వాల్మీకి, వివిఎస్ రాజు, వెలుపల విష్ణు మాదిగ, మునిరతి అరుణ్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు సోమ శేఖర్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ, వర్క్ వీసాలపై కెనడా కొత్త రూల్స్

. ఇతర దేశాల నుంచి కెనడాకు విద్య, ఉద్యోగాలు, తాత్కాలిక బస కోసం వెళ్లేవారిపై, మరీ ముఖ్యంగా భారతీయులపై దీని ప్రభావం పడుతుంది. వివిధ కారణాలను చూపించి, ఈటీఏ, టీఆర్‌వీ, వర్క్ పర్మిట్, స్టడీ పర్మిట్లను కెనడా ఇమ్మిగ్రేషన్, బోర్డర్ అధికారులు రద్దు చేయవచ్చు. తప్పుడు సమాచారం ఇవ్వడం, క్రిమినల్ రికార్డు ఉండటం వంటి కారణాలను చూపి రద్దు చేయవచ్చు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత కెనడా నుంచి తిరిగి వెళ్లిపోతానని వీసాదారు సంబంధిత అధికారికి నమ్మకం కలిగే విధంగా చెప్పలేకపోయినా ఆ పర్మిట్‌ను రద్దు చేయవచ్చు. పర్మిట్లు రద్దయితే కెనడా నౌకాశ్రయాల్లోకి ప్రవేశించే అవకాశం ఉండదు.

**మస్క్ కెనడా పౌరసత్వానికి ఎసరు!**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సన్నిహిత సంబంధాలు.. బిలియనీర్ ఎలాన్ మస్క్ కెనడా పౌరసత్వానికి ఎసరు తెచ్చిపెట్టింది. మస్క్ కెనడా పౌరసత్వాన్ని రద్దు చేయాలని 1.5 లక్షల మంది పార్లమెంటరీ పిటిషన్‌పై సంతకం చేశారు. డొనాల్డ్ ట్రంప్‌నకు సలహాదారు, డోజ్ హెడ్‌గా వ్యవహరిస్తున్న మస్క్.. కెనడా జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారంటూ ఫిబ్రవరి 28న హౌస్ ఆఫ్ కామన్స్‌లో పార్లమెంటరీ పిటిషన్ దాఖలైంది. మస్క్ కెనడా పాస్‌పోర్ట్, పౌరసత్వాన్ని వెంటనే రద్దు చేయాలని తమ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడోని పిటిషన్‌లో కోరారు. ఆదివారం రాత్రి నాటికి పిటిషన్‌పై సంతకం చేసిన వారి సంఖ్య 1,57,000కి చేరుకుంది. మస్క్ తల్లి 'మేయి మస్క్' కెనడియన్. తద్వారా ఆయనకు కెనడా పౌరసత్వం కూడా లభించింది. కెనడాపై డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న ధోరణి ఆ దేశస్థుల్ని ఆగ్రహానికి గురిచేస్తున్నది. కెనడా దిగుమతులపై టారిఫ్‌లు పెంచుతానని, అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలంటూ కెనడాపై ట్రంప్ బెదిరింపులకు దిగటం కెనడియన్లను తీవ్రంగా రెచ్చగొట్టింది.

## తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



**నవాబుపేట్ ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):** సోమవారం హైద 0 రాబాద్ ఆఫీస్ లో నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో ఘనంగా సన్మానించారు. వారితో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. మండలలో మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో పని చేసిన కార్యకర్తలకు నాయకులకు, సరైన న్యాయంతో పాటు తగు గుర్తింపు కల్పించాలని అదే విధంగా పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీలో సముచిత స్థానంతో కూడిన పదవులతో గౌరవించి, వారి శ్రమకు గుర్తింపుకల్పించాలని కోరినట్టు కొండల్ యాదవ్ తెలిపారు.

## మానవత్వం చాటుకున్న గ్రామ యువకుడు విజయ్.

- స్వచ్ఛంద సేవకు ముందుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు
- వారం రోజులుగా గ్రామంలో పేరుకుపోయిన చెత్త చెదారం.
- గమనించిన స్థానిక యువ నాయకుడు విజయ నాయక్.
- స్వచ్ఛందంగా అద్దె ట్రాక్టర్లో చెత్త తరలింపు.
- పాడైన గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు వెంటనే మరమ్మతులు చేయించాలని గ్రామస్తుల డిమాండ్.




**పెద్దేముల్ ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):** గ్రామంలో పేరుకుపోయిన చెత్త చెదారని చూసి నడుం బిగించిన ఓ యువకుడు. పెద్దేముల్ మండల పరిధిలోని మదనంతాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు విజయ నాయక్.. గ్రామంలో గత వారం రోజుల నుండి చెత్త ఎక్కడికి అక్కడే పేరుకుపోయింది. గ్రామపంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ పాడవడంతో, వారం రోజుల నుండి గ్రామంలోని వీధి వీధిన చెత్త చెదారం ఎక్కడికక్కడే పేరుకుపోయింది. ఇది గమనించిన యువ నాయకుడు విజయ్, తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి గ్రామంలోని ఓ వ్యక్తి దగ్గర నుంచి ట్రాక్టర్ను అద్దెకు తీసుకొని, గ్రామంలో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని సేకరించి ట్రాక్టర్ ద్వారా ఊరి బయటకు తరలించాడు. ఈ రకమైన సేవా భావం సమాజంలో మార్పుకు నాంది పలుకుతుంది.ఆయనలాంటి యువత ఎవరైనా గ్రామ అభివృద్ధికి నడుం బిగిస్తే, మార్పు తప్పకుండా కనబడుతుంది. ఇతని కృషి గ్రామస్థులకు ప్రేరణగా నిలిచేలా, స్థానిక అధికారులు మరియు గ్రామ పెద్దలు అభినందించాలని, అవసరమైన సహాయం అందించాలని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ మేరకు పాడైపోయిన పంచాయితీ ట్రాక్టర్ను వెంటనే మరమ్మత్తులు చేయించి.. అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## భూ కబ్జాదారుడిపై విలేకరులు పెందుర్తి ఎమ్మార్వోకి ఫిర్యాదు

-కబ్జా భూమిని తొలగించేందుకు వెళ్లిన ప్రభుత్వ అధికారులు, విలేకరులపై దాడి

-కబ్జాదారులపై పెందుర్తి పోలీస్ స్టేషన్లో ప్రెస్ క్లబ్ విలేకరుల ఫిర్యాదు



**పెందుర్తి,ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):** ప్రభుత్వ భూముల్లో భూ కబ్జాలకు పాల్పడుత్ను అక్రమ నిర్మాణాలు కట్టిస్తున్న పెందుర్తి నియోజకవర్గం, వేపగుంట విలేజ్ బంటాకాలనీ దరి అప్పలనరసయ్యకాలనీలో సర్వే నెం. 75 ప్రభుత్వ భూమిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్నాడని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ ప్రణాళిక విభాగానికి, మరియు పెందుర్తి మండల తాసిల్దార్ కార్యాలయం వీఆర్వోకి ఫిర్యాదు అందడంతో తొలగించడానికి వెళ్లారు. తొలగించడానికి వెళ్లిన ప్రభుత్వ అధికారులపైన, కవరేజ్ చేయడానికి వెళ్లిన స్థానిక విలేకరులపై దాడిచేసి, దుర్భాసలాడిన విషయంపై పెందుర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు పెందుర్తి మండల తాసిల్దార్ కు, పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. దీనిపై స్పందించిన ఎమ్మార్వో ప్రభుత్వ భూములను కబ్జా చెసిన వ్యక్తులపైన మరియు దాడి చేసిన వ్యక్తులపైన తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాసిల్దార్నీ, పెందుర్తి పోలీస్ స్టేషన్ ఎస్సై కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, విశాఖ జిల్లా జాప్ అధ్యక్షులు సింగంపల్లి శ్రీనివాసరావు, గోపాలపట్నం నుంచి పెందుర్తి వరకు పనిచేసిన విలేకరులున్నారు.

## విశాఖపట్నం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద 300 మంది బ్రహ్మకుమారిస్ నిర్వహించిన శాంతి యాత్ర



**విశాఖపట్నం,ఫిబ్రవరి 23(ప్రజాక్షేత్రం):** విశాఖ జిల్లా జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నుండి మద్దిలపాలెం మీదుగా హనుమంతవాక సింహాచలం మీదుగా పెందుర్తి జంక్షన్ వరకు శాంతియాత్ర నిర్వహించను విశ్వ శాంతి కోసం బ్రహ్మకుమారిస్ ప్రజాపిత బ్రహ్మకుమారిలు బ్రహ్మకుమారి కుమారులతో బి కే సత్యవతి బి కే రామేశ్వరి సంఘమిత్ర వ్యవస్థాపకులు సూరిబాబు పరమాత్మ జెండా తో ప్రారంభం చేశారు. మహాశివరాత్రి శుభ సందర్భంగా పవిత్రతకు శాంతికి సహనానికి ప్రతిమూర్తులైన బ్రహ్మకుమారీలు వారు తమ ఆధ్యాత్మిక బోధనలతో వ్యక్తిగత మరియు ప్రపంచ శాంతిని పెంపొందిస్తూ విశ్వశాంతిని నెలకొల్పే ప్రయత్నం చేస్తున్నారు వారు చేసే ఈ ప్రయత్నం ప్రపంచాన్నే మార్చి స్వర్ణమ యుగాన్ని తీసుకొస్తుంది ఈ యాత్రలో పాల్గొన్న వారిని యాత్రను నిర్వహిస్తున్న వారిని మనసారా అభినందించారు మానసిక ఒత్తిడికి తట్టుకోలేకుండా అనేక ప్రకారాల హింస జరుగుతున్న నేటి నేపథ్యంలో మరియు మాదకద్రవ్యాలని సేవనం చేసేటటువంటి నేపథ్యంలో నుండి దుర్గుణాలు నుండి ముక్తులయ్యేందుకు యావత్ ప్రజానీకానికి తమ వంతు శాంతి సందేశం అందించారు ఎంవిపి కాలనీ రాజయోగ సెంటర్ ఇన్చార్జి బి కే సత్యవతి మౌనంగా చేస్తున్నటువంటి శాంతి యాత్ర విశాఖ నగరవాసులందరికీ కూడా శాంతి సుఖమైన వైబ్రేషన్స్ ని అందించే విధంగా ఈ శాంతి మయమైన యాత్ర నడుపుతున్నామని తెలియజేశారు అనేక ప్రకారాల అలజడలతో కూడినటువంటి నేటి సమాజంలో ప్రతి ఒక్క వ్యక్తికి జీవితంలో సుఖము శాంతి తప్పకుండా కావాలని దానికోసం అశుద్ధ ఆహార పానీయాల సేవనమును మానివేయాలని పవిత్ర జీవనాన్ని జీవించేందుకు తాము మానవాళి అందరికీ తమ పవిత్ర జీవించాలని శాంతి సుఖము రాజయోగం ద్వారా అలవడుచుకోవాలని బికే సత్యవతి తెలియజేశారు చోడవరం సెంటర్ ఇన్చార్జ్ కుమార్ అక్కయ్య కూడా ఈ శాంతి యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బ్రహ్మకుమారీలు కుమారులు శుభాకాంక్షలు తెలియజేస్తూ రానున్న మహాశివరాత్రి శుభ సందర్భంగా పరమేశ్వరుని యొక్క ధ్యానము అందరికీ నిత్యవసరమని తెలియజేశారు అందరికీ ప్రయాణం భగవంతుడిని పట్ల మనసును శ్రద్ధ భక్తి కలిగి ప్రీతిబుద్ధి మనసును మలిచ్చేందుకు నిర్వహిస్తున్నామని బ్రహ్మకుమారి రామేశ్వరి తెలియజేస్తూ ఈ యాత్ర గాంధీ విగ్రహం నుండి ప్రారంభమై పెందుర్తి జంక్షన్ వరకు కొనసాగుతుందని తెలియజేశారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సమాజ సేవలను అందిస్తున్న శ్రీ సూరిబాబు సంఘమిత్ర సోషల్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు వారు కూడా పాల్గొని అందరికీ శుభాభి నందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణి,గాయత్రి స్వర్ణలత,రష్మీ సౌమ్య మొదలైన వారు పాల్గొన్నారు.

## ప్రముఖ కోజెంట్ ఈ - సర్వీసెస్ కి 7 గురు ఆర్జేసి డిగ్రీ విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం,ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** ప్రముఖ సర్వీసెస్ సంస్థ కోజెంట్ ఈ %-% సర్వీసెస్ యస్.బి.ఐ.టి లో నిర్వహించిన ఆఫ్ క్యాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్ కు ఆర్జేసి డిగ్రీ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటు గా డిగ్రీ విద్యార్థులకు యాక్సిస్ బ్యాంక్ కు అనుబంధంగా వర్చువల్ బ్యాంకర్ పోస్ట్ లకు , అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించి వారి భవిష్యత్తుకు ఆలంబనగా ఉద్యోగ కల్పన చేకూ ర్చాలనేదే తమ సంకల్పం అని ఆయన తెలిపారు.ఖమ్మం లో ఏ డిగ్రీ కళాశాలకు సాధ్యం కాని విదంగా మా కళాశాల విద్యార్థులు ప్లేసెమెంట్ సాధించడం సంతోషం కలిగిందని ఆయన తెలియజేసారు. కంపెని హెచ్ ఆర్ మేనేజర్ ప్రబీష్ ఆధ్వర్యంలో వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట గ్రూప్ డిస్కషన్ అనంతరం చివరి హెచ్. ఆర్. రౌండ్లో 7 గురు విద్యార్థులు ఉద్యోగ అర్హత సాధించారని కళాశాల డైరెక్టర్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తమ డిగ్రీ ముగిసిన వెంటనే యాక్సిస్ బ్యాంక్ బెంగుళూరులో రిపోర్ట్ చేయాలనీ సంవత్సరానికి 260000/(రెండు లక్షల అరవై వేల రూపాయలు) ఆదాయం పొందుతారని ఆమె తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు డిగ్రీ చివరి సంవత్సరములోనే వర్చువల్ బ్యాంకర్ ఉద్యోగలకు ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకారణమని తెలిపారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ట్రైనింగ్ తోపాటు అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపికవ్వడం ఎంతో ఆనంద దాయకమని, ఇప్పటి వరకు తమ కళాశాల నుండి ఏంతో మంది విద్యార్థులు ఉన్నతమైన ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని దీనికి కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి, ప్రత్యేక కృత్ఞతలు తెలియజేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ. లింగయ్య, టి పి. ఒ కే. ఆంజనేయులు, ఏ సునంద, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలను పైకి కట్టాలి

-భద్రత కోసం తక్షణ చర్యలు చేపట్టాలి.

-పలుమార్లు విద్యుత్ అధికారులకు తెలియజేసిన ఎలాంటి స్పందన లేదు.

-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన.. బోయిన నర్సింహులు.




**పెద్దేముల్ ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** తమ పొలంలో విద్యుత్ తీగలను పైకి కట్టాలని సోమవారం పెద్దేముల్ గ్రామానికి చెందిన బోయిని నర్సింలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమ పొలంలో విద్యుత్ తీగలు చేతికి తాకే ఎత్తులో ఉన్నాయి, దీంతో పొలం పనులు చేసుకోలేకపోతున్నాము అని విద్యుత్ అధికారులకు పలుమార్లు తెలియజేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని బాధితుడు నరసింహులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ప్రజావాణిలో తమ పొలంలో కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను తక్షణమే కరెంటు పోల్ సాయంతో పైకి కట్టాలని దరఖాస్తు పెట్టుకున్నాడు. ఈ సందర్భంగా నరసిములు మాట్లాడుతూ... గత వారం రోజుల నుండి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో,తమ పొలంలో పనులు చేసుకోలేక పోతున్నాము అని అన్నారు. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి రెండు కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి.. విద్యుత్ తీగలను పైకి కట్టాలని డిమాండ్ చేశారు.

## బస్వాపూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం..!



**బంట్వరం ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో బంట్వరం మండల పరిధిలోని బాస్వాపూర్ గ్రామంలో బీసీ కాలనిలో సోమవారం సీసీ రోడ్ల పనులను మర్పల్లీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శకం నర్సింలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ ఇంత భారీ ఎత్తున నిధులు కేటాయించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు బస్వాపూర్ గ్రామం ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శకం రాములు, బంట్వారం మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణాయ, మాజీ వార్డ్ మెంబర్ అనందం, పి.కృష్ణాయ, పూర్ణోతం బాగాన్న, రాములు, లక్ష్మారెడ్డి , కే రావి, ,జి,వెంకటప్ప, పి,రవి అనంతయ్య, మానిక్యప్ప, హన్మంతు, నరసప్ప, బోయిని చేంద్రప్ప, బొయిని మానీ, సంకురి శ్రీకాంత్, సంకూరి నరేష్,బేగారి పరంధం, తలారి ఆంజప్ప గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏఐ ల్యాబ్ ప్రారంభం.

- ప్రభుత్వ నిర్ణయంతో ఏర్పాటు
- సాయిపూర్లో ప్రారంభించిన ఏఎంఓ రామ్ మస్త




**తాండూర్ ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** జిల్లాలోని తాండూరు పట్టణంలోని పాఠశాలలో ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ల్యాబ్ ను ఏర్పాటు చేశారు. సోమవారం పట్టణంలోని సాయిపూర్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ల్యాబ్ ను ఏఎంఓ రామ్ మస్త ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు పాఠశాలలో ఏఐ ల్యాబ్ ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో భాషతో పాటు గణిత శాస్త్రంలో సామర్థ్యాలను పెంచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు.విద్యార్థులు ఎఫ్ఎల్ఎన్ ద్వారా నేర్చుకోవడం వల్ల లోపాలను సరిచేసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు ఏఐ విద్యను అందించడంలో సలహాలు, సూచనలు అందించారు. మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్, కాంప్లెక్స్ హెచ్ఎంలు మాట్లాడుతూ ఏఐ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. చదువులో వెనుక బడిన విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ ద్వారా సామర్థ్యాలు మెరుగు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ వెంకటమ్మ, హెచ్ఎం నర్సింహా రెడ్డి, ఉపాధ్యాయులు హరీష్ కుమార్, ప్రభులింగం గౌడ్, విద్యారాణి, సంధ్యారాణి, రాములు, ఐఈఆర్పీ గంగ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరించాలి

-ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కాంట్రాక్టర్ల వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీఎంసీ కాంట్రాక్టర్ల అసోసియేషన్ చైర్మన్.రొంగళి జగన్నాథం




**విశాఖపట్నం,ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):** విశాఖ జీవీఎంసీ మున్సిపల్ కాంట్రాక్టర్ల సమస్యలు, ఇతర ముఖ్య అంశాలు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం డాబాగార్డెన్స్ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశములో భాగంగాఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కాంట్రాక్టర్ల వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీఎంసీ కాంట్రాక్టర్ ల అసోసియేషన్ చైర్మన్ రొంగళి జగన్నాథం, జీవీఎంసీ కాంట్రాక్టర్లు తమ సమస్యలను మీడియాకు తెలిపారు ఇప్పటివరకు జీవీఎంసీ కాంట్రాక్టర్లకు 400 కోట్లకు రూపాయలుగా పైగా బకాయిలు జీవీఎంసీ పడ్డరని తద్వారా జీవీఎంసీ కాంటాక్టర్ల కుటుంబాలు ఎంతో ఆవేదన చెందుతున్నారని, ఈ నేపథ్యంలో వారు రోడ్డున పడ్డారని కనుక తక్షణమే జివిఎంసి మేయర్ గొలగని హరి వెంకట కుమారి తక్షణమే స్పందించాలని అన్నారు. అరున్నర ఏళ్ల నుంచి పెండింగ్ లో వున్న స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ సుమారు 6 కోట్లు ఇప్పటికి చెల్లించలేదన్నారు కోర్టు కు వెళ్లిన వారికి చెల్లించారని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో గత రెండు రోజుల క్రితం జీవీఎంసీ కాంట్రాక్టర్లు వారి కుటుంబాలతో కలిసి తమ ఆవేదన కూడా అధికారులకు వెళ్లబుచ్చారని అన్నారు కార్యక్రమంలో జీవీఎంసీ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు మీడియా సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు పివిస్ ప్రసాద్, సిహేచ్ ప్రసాదరావు, బాల సత్యనారాయణ, అంగా రమేష్, ఎం వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ థింకింగ్ డే సెలబ్రేషన్స్ లో గ్రీన్ సిటీ స్కూల్ విద్యార్థులు



**కంచరపాలెం, ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** స్కౌట్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు బేడెన్ పావెల్, లేడీ బేడెన్ పావెల్ జయంతి వేడుకలు సందర్భంగా భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ విశాఖపట్నం జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దాసరి వేణు గోపాల్ ఆధ్వర్యంలో న్యూ కాలనీ ఈస్ట్ కోస్ట్ రైల్వే కాంపింగ్ సెంటర్ నందు వరల్డ్ థింకింగ్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్ చీఫ్ కమిషనర్,జిల్లా విద్యశాఖ అధికారి ఎన్ ప్రేమ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై సూచనలు ఇచ్చారు,అనంతరం గాజువాక వడ్లపూడి పరిధి గ్రీన్ సిటీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శిక్షణ పొందుతున్న స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థినీ,విద్యార్థులను అభినందిస్తూ చదువుతోపాటు స్కౌట్ అండ్ గైడ్స్ లో ఉన్నత శిఖరాలను చేరాలని ఆయన కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వేణు గోపాల్ మాట్లాడుతూ బాల బాలికలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపయోగపడే ఈ స్కౌట్ ఉద్యమాన్ని ప్రతి పాఠశాలలో ప్రారంభించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిషనర్ స్కౌట్ ఆర్ మధు సూదన రావు,జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ డా,మారుతి హరీష్ కుమార్, జిల్లా ట్రైనింగ్ కౌన్సిలర్ గుండి జానకి రాము,పి కిషన్ కుమార్,సి హె చ్ చిన్నమ్మలు,వై రాంబాబు స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు, వాల్టర్ డివిజన్ రైల్వే సిబ్బంది,స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ,ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** భువనగిరి నియోజకవర్గం లో బీబీనగర్ జమీల్పేట్ గ్రామానికి చెందిన రామ్ రెడ్డి, 1,50,000 బోనగిరి పట్టణం విద్య నగర్ కు చెందిన సయ్యద్ మునురుద్దీన్ 2.50.000, వలిగొండ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మకు 1,50,000 ,అనారోగ్యముతో నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి 5.00.000, బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు,అధైర్య పడకండి మీ కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

## లీడర్ పత్రికకు ఆర్డీవో జారీ చేసిన నోటీసులు రద్దు చేయాలి

**- పత్రికా స్వేచ్ఛపై దాడికి పాల్పడిన ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలి.**
**-జిల్లా కలెక్టర్ కు జర్నలిస్టు సంఘాలు వినతి.**




**విశాఖపట్నం, ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):** లీడర్ దినపత్రికకు చట్ట వ్యతిరేకంగా ఆర్డీవో శ్రీ లేఖ జారీ చేసిన వారంట్ నోటీసును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పలు జర్నలిస్టు సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందజేశారు. లీడర్ పత్రికలో వచ్చిన రెండు కథనాలపై ఆ నోటీసులు జారీ చేశారని కాలం చెల్లిన సి ఆర్ పి సి చట్టం ప్రకారం ఇచ్చిన నోటీసులు రద్దు చేయాలని ఆయన దృష్టికి తెచ్చారు.రెండేళ్లకు పైగా జైలు శిక్ష పడే సెక్షన్లు నమోదు చేస్తాం..పత్రికను ఎందుకు మూసి చేయకూడదు.. అక్రిడేషన్లు ఎందుకు రద్దు చేయకూడదు... ప్రజల శాంతి సామరస్యాలకు విఘాతం కలిగిస్తున్నారు.. అంటూ ఆ నోటీస్ లో పేర్కొనటం పూర్తిగా చట్ట రుద్ధమని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పత్రికలను రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు వాటిపై ఏదైనా చర్యలు తీసుకొని అధికారం కేవలం ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా ( పి ఆర్ జి ఐ)కు,అక్రిడేషన్లు జారీ, నిలుపుదల అధికారం జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీలకు మాత్రమే ఉందని కలెక్టర్ కు తెలిపారు.దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్య తమ దృష్టిలో ఉందని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తమతో మాట్లాడారని,పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొద్దిసేపు కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడుకుందాం..చట్ట వ్యతిరేక నోటీసులు రద్దు చేయాలి.. ఆర్డీవో ను సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ లేని అధికారాలను మీడియాపై చెలాయించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆర్డీవో పత్రికా స్వేచ్ఛపై దాడికి దిగారన్నారు. ముదపాక భూముల కుంభకోణంలో అనేకమంది పేద లబ్ధిదారులు నష్టపోయారని న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడానికి బదులు ఈ బెదిరింపు నోటీసులు ఏంటని దుయ్య బట్టారు.భూకబ్జాలు, ప్రభుత్వ అధికార్ల నిర్లక్ష్యంపై వార్తలు రాస్తే అది ప్రజల శాంతి సామరస్యాలకు ఎలా విఘాతం కలుగుతుందని ప్రశ్నించారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాపిత జర్నలిస్టు ఉద్యమంగా మారుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, ఐడిజే ఎన్ రాష్ట్ర అధ్యక్షుడు టి.నానాజీ,ఏపీయుడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు కె.చంద్రమోహన్, ఏపీజేయూ రాష్ట్ర నాయకులు ఇఎన్ఎస్ బాలు, ఏపీఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, కార్యదర్శి బి.సురేష్, టీజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.జార్జి ,జాప్ జిల్లా కార్యదర్శి కె.ఎం. కీర్తన్, ఐడిజెఎన్ ప్రతినిధులు పి.మధు, గిరి, శేషు, శ్రీనివాస్,డేవిడ్,మహిళా జర్నలిస్టులు అనుపమ యాదవ్, వరలక్ష్మి, లతా, సారా,సామ్నా కార్యదర్శి ఎం. కృష్ణ కిషోర్, ఏ ఎస్ ఎం ఐ ఎన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. కమల్ కుమార్,సీనియర్ జర్నలిస్టులు ఎం.వి. ఎస్.జి తిలక్,కె. పరశురామ్,సూర్యం, ఎస్వీ రమణ, గోగుల శ్రీనివాసరావు, బంటయ్య, పృధ్వీరాజ్, పీటర్ ప్రదీప్, చక్రవర్తి, ఎం. శ్రీహరి, శివ,సాయికుమార్, ఆర్.శ్రీనివాసు,సాయి సంతోష్, సతీష్, ఏపీఈ ఎన్ పిఏ, ఎస్ సి ఆర్ డబ్ల్యు ఏ, ఏపీఈఎంజెఏ,ఏపీఎస్ ఎస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్లిన డీటీ కి ఘనంగా వీడ్కోలు సన్మానం



**ఖమ్మం,ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** ముదిగొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ గా విధులు నిర్వహించిన ఉసికల ఉపేందర్ ఖమ్మం ఎస్.వై.ఎస్.ఓ యూత్ అండ్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ డిప్యూటీ సెక్షన్ ఆఫీసర్ (డిప్యూటీ తహశీల్దార్) గా బదిలీ పై వెళ్తున్న నేపథ్యంలో సోమవారం రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆధ్వర్యంలో రెవిన్యూ సిబ్బందితో కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ సునీతా మాట్లాడుతూ అనతి కాలంలోనే ఉద్యోగులందరినీ సమన్వయం చేసుకుంటూ ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి మండల రెవిన్యూ సేవల్లో కీలక పాత్ర వహించారని అన్నారు.బదిలీకి విచారం వ్యక్తం చేస్తూ,మళ్ళీ అవకాశం వచ్చినప్పుడు ముదిగొండ మండలానికి సేవలందించాలని కోరారు ఈ కొద్ది రోజుల్లోనే డిప్యూటీ తహశీల్దార్ ఉసికల ఉపేందర్ చేసిన అమూల్యమైన సేవలను తహశీల్దార్ మరియు రెవిన్యూ సిబ్బంది కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ నూతన డిప్యూటీ తహశీల్దార్ కె.లక్ష్మి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,ప్రసన్న కుమార్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నంది అవార్డు గ్రహీత శ్రీ జామి సాంబమూర్తి సత్కార సన్మాన కార్యక్రమం




**విశాఖపట్నం,ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):** విశాఖపట్నం 13 వ వార్డ్ ఆరిలోవ కలింగవైశ్య సంఘం అధ్యక్షులు జామి సాంబమూర్తి కి నంది అవార్డు వచ్చినందున ఆరిలోవ కళింగ కోమటి,కమిటీ మరియు కుటుంబ సభ్యులుసత్కార సన్మాన కార్యక్రమం విశాఖపట్నం ప్రాంతీయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర సంఘం అధ్యక్షులు మరియు కార్యదర్శి మూడుసార్ల లోవ ర్కు యందు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ,సాంబమూర్తి దంపతులకు ఈ సందర్భంలో అందరూ శుభాకాంక్షలు తెలిపారు పెద్దలు మాట్లాడుతూ మరెన్నోఅవార్డులు సన్మానాలు గెలుపొందాలని ఆ వాసవి మాత చల్లని దీవెనలు ఉండాలని తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారుముందుగా విశాఖపట్నం రిజిస్టర్ తంగుడు ఉపేంద్ర మరియు ఉలవల బాబ్జీరావ్ వారి దివ్య హస్తములతో ఈ కార్యక్రమం జ్యోతి ప్రజలను చేశారు ఈ కార్యక్రమంలో వైశ్యరాజు జ్యువెలర్స్ వారి పూర్తి సహాయ సహకారాలు అందించారు జీజే హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ చెక్ అప్ క్యాంప్ ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశాఖ జిల్లా తూర్పు నియోజవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, రాష్ట్ర బీసీ నాయకులు సన్యాసిరావు, రాష్ట్ర కళింగ వైశ్య అధ్యక్షులు బోయిన గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శి కోరాడ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు పట్నాల శ్రీనివాసరావు, రాష్ట్ర కళింగ వైశ్య నాయకులు సాయి రమేష్, పెంట చంద్రభూషణరావు, వైస్ రాజు భద్రగిరి రాజు, డాక్టర్ శివాజీ, ఆరిలోవ కళింగ వైశ్య సంఘంకమిటీ సభ్యులు మరియు ,కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతీయ సంఘ అధ్యక్షులు కార్యదర్శులుగ్రేటర్ విశాఖపట్నం యూత్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ,పెద్దలు పిల్లలు కుటుంబ సమేతంగా వచ్చేసి ఈ కార్యక్రమం జయప్రదం చేశారు.

## ఆరూరు శివాలయంలో నాయకులకు ఘనంగా సన్మానం



**వలిగొండ,ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పరిధిలోని అరూరులో, ఆదివారం రోజున శివాలయంలో వలిగొండ మండల్ ఓ డి సి సెల్ అధ్యక్షుడు చిలకమర్రి కనకాచారిని,ఘనంగా సన్మానించిన మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి ,మాజీ సర్పంచ్ చిట్టెడి జయమ్మ,సింగల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి,తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించండి,పి4, ఎంఎస్ఎంఈ, మిస్సింగ్ హౌస్ హెూల్డ్ డేటా సర్వేలను వేగవంతంగా పూర్తిచేయండి

**-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 168 దరఖాస్తులు**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**సున్నిపెంట/నంద్యాల ఫిబ్రవరి 24,(ప్రజాక్షేత్రం):** ప్రజా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సున్నిపెంటలోని తాసిల్దార్ కార్యాలయం నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. స్వీకరించిన ప్రతి అర్జీని అధికారులు చదివి అధికారి లాగిన్ లో తప్పనిసరిగా ఆమోదించడంతో పాటు వితిన్ ఎస్ఎల్ఎలోగా నాణ్యతతో పరిష్కరించాలని తెలిపారు. రీ ఓపెన్ అయిన దరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పూర్తి చేయాలని సూచించారు. సీఎమ్ఓ కార్యాలయము, ఉప ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖుల నుంచి వచ్చిన అర్జీలకు అధికారులు ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కింది స్థాయి అధికారులు పరిష్కరించిన అర్జీలకు సంబంధించిన ఎండార్స్మెంట్లను జిల్లా స్థాయి అధికారులు చదివి సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తున్నారో తెలుసుకొని ఆడిట్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పి4 సర్వే, మిస్సింగ్ హౌస్ హెూల్డ్ డేటా, ఎంఎస్ ఎంఈ సర్వే, చిల్డ్రన్ ఆధార్ అప్డేట్ లను మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని పారామీటర్లలో బనగానపల్లి, బేతంచెర్ల, సిరివెళ్ల మండలాలు వెనుకబడి ఉన్నాయని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 168 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత కాల పరిమితులోగా పరిష్కరించాలని ఎండార్స్ చేస్తూ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## నంద్యాల పట్టణంలో తారు తో కాకుండా పేపర్ తారు తో రోడ్లు వేస్తున్న వైనం:ఎస్ డి పి ఐ



**నంద్యాల జిల్లా,ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** ఎస్ డి పి నంద్యాల అసెంబ్లీ కార్యదర్శి ఎస్ సుల్తాన్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ ఫంక్షన్ హాల్ నుండి ఫరూక్ నగర్ కు వెళ్లే రోడ్డు లో గత నెలలో పైపులైను పనులు చేసి దాదాపుగా నెల రోజులు గుంతను అలాగే ఉంచేసి అటు పోయే పాదాచారులకు, వాహనాలకు చాలా ఇబ్బందులకు గురి చేసినారు. తర్వాత సంబంధిత అధికారులు అక్కడి గుంతను పూడ్చివేసి దానిమీద పేపరు మందం తారు వేసి తూతూ మంత్రంగా పని చేసి వదిలేసినారు, తారు వేసిన తర్వాతి రోజే భారీ వాహనాలు దానిమీద వెళ్లేసరికి లోపలికి గుంత ఏర్పడి లోపలి మట్టి బయటికి కనిపిస్తూ వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బంది ఏర్పడింది నిత్యం ఇటు వైపు పెద్దపెద్ద వాహనాలు వెళుతూ ఉంటాయి రోడ్డు ఇంకా లోపలికి కృంగిపోతే అటువైపు అనుకోకుండా ప్రమాదం జరిగే అవకాశం ఉంది.అటువైపు నుండి ఎక్కువగా భారీ వాహనాలు,పాదాచారులు మరియు ముఖ్యంగా స్కూల్ పిల్లలు వెళ్తూ ఉంటారు కావున ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని పేపరు రోడ్లు కాకుండా నాణ్యత గల రోడ్లను వేయవలసిందిగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ బ్రాంచ్ నాయకులు సిద్దిక్,సులెమన్ ఆరో వార్డు బ్రాంచ్ నాయకులు హుస్సేన్ భాష, సల్మాన్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మందులు పంపిణీ




**నంద్యాల,ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** మహా శివరాత్రి మహెూత్సవాలను పురస్కరించుకుని జనసేన పార్టీ తరఫున సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి ఔషధాలను విరాళంగా అందజేసినట్లు నంద్యాల జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్,సెవెన్ హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భాగస్వామి జనసేన నాయకులు సుధా మోహన్ రెడ్డి పేర్కొన్నారు.జనసేన పార్టీ సమాజసేవ, ప్రజా సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్న సందర్భంలో,ఈ వైద్య సేవా కార్యక్రమం ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎంతో తోడ్పడుతుందని జనసేన నంద్యాల సమన్వయకర్త పిడతల సుధాకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, కమిటీ సభ్యులు ఉస్మాన్ బాషా,జనసేన కార్యకర్తలు వెంకటేష్ ,సందీప్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి: పోలీస్ కమిషనర్



**ఖమ్మం,ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మార్చి 2 నుంచి ప్రారంభంకానున్న రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మసీదు (ఇంచార్జులు) ముస్లిం మత పెద్దలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...మత సామరస్యానికి ప్రతీకగా ఖమ్మం జిల్లా వుందని, సోదర భావంతో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ మెలగడం జిల్లాలో మంచి సంప్రదాయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో రంజాన్ ఉపవాస దీక్షలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీసుశాఖ దృష్టికి తీసుకురావాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసుశాఖ పక్షాన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. చోరీ లు జరగకుండా సీసీయస్ పోలీసులు, ఈవ్ టిజింగ్ జరగకుండా షీ టీమ్ బృందాలు అందుబాటులో వుండాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహరం అందజేస్తామని అన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, సిఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వలిగొండ,ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ,పులిగిల్ల గ్రామానికి చెందిన నిరుపేద శతాధిక వృద్ధుడు, వేముల నర్సయ్య 115 ఆదివారము మృతిచెందగా ,గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల మాధవరెడ్డి, సోమవారం రోజున మృతిని కుటుంబానికి పరామర్శించి ,పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సంభాస్కర్ ,ఉపాధ్యక్షులు వాకిటి సంజీవరెడ్డి ,బుక్క మనోజ్ ,కుమార్ ,పల్లెర్ల యాదయ్య, కొమ్మిడి వెంకటరెడ్డి ,బుగ్గ శ్రీను, బుగ్గ మల్లయ్య, పల్లెర్ల స్వామి, నాగరాజు, నాగేందర్, ఇతరులు పాల్గొన్నారు,

# ప్రత్తిపాడులో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ప్రతిపాడు,ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం)

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు ప్రతిపాడు నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు, నియోజవర్గ ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజుల ఆధ్వర్యంలో ప్రతిపాడు( మండలం) లో స్థానిక ఎన్డీఏ శ్రేణులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖర%శీ% కి మద్దతుగా నిలవాలని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి , కరపత్రాలు పంచుతూ ఓట్లను అభ్యర్థించారు.. ఈ సందర్భంగా మెట్ల రమణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారములోకి వచ్చాక రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.. గత ప్రభుత్వంలో అనేక రంగాల్లో వెనుకబడిన ఈ రాష్ట్రాన్ని ఎన్నో వ్యయ ప్రయాసలు పడి చంద్రబాబునాయుడు ఇప్పుడే గాడిన పెడుతున్నారని అన్నారు. రాష్ట్రం లక్షల కోట్ల అప్పులతో మోయలేని భారాన్ని మోస్తుందని, భావితరాల భవిష్యత్తుకు విఘాతం కలిగించే విధంగా గత ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.. భావితరాల భవిష్యత్తు కోసం నిరంతరం కోసం శ్రమించే చంద్రబాబు రాష్ట్రానికి ఒకపక్క పెట్టుబడులు తెస్తూనే, మరోపక్క కేంద్రం నుండి నిధులు రాబడుతూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు..

కావున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లందరూ చంద్రబాబు నాయుడు గారు నిలబెట్టిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు.. ప్రత్యేక పరిశీలకులు గంటా నూకరాజు మాట్లాడుతూ విద్యావేత్తలైన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ లు అందరూ రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొమ్ముల కన్నబాబు, మదినే దొరబాబు , యర్రాబత్తుల గోవింద నాయుడు, గొంతెన సురేష్, చిలకమర్తి వీరభద్రం, రావూరి తాతాజీ, పోలిశెట్టి శ్రీనివాస్, మదినే స్వామి, గోవిందరాజులు, రవి, రానా, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి...

**- భారీగా పడిపోతున్న మిర్చి ధరల పైన సమీక్షించాలి...**

**-మార్కెట్లో ప్రస్తుతం మిర్చి కి లభిస్తున్న ధరతో పాటు రైతులకు అదనంగా క్వింటాకు 10000 చెల్లించాలి**

**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మిర్చి రైతుల ఆవేదన పట్టదా...**

**-మిర్చి ఎగుమతుల పైన సమీక్షించాలి, రైతులకు మద్దతు ధరపైన తక్షణమే చర్యలు చెల్పట్టాలి...**

**-బిఆర్ఎస్ పార్టీ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి...**

నర్సంపేట ఫిబ్రవరి24, ప్రజాక్షేత్రం.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... మార్కెట్లో రోజు రోజుకు భారీగా పడిపోతున్న మిర్చి ధరను చూసి రైతులు తీవ్రఆందోళనకు గురి అవుతున్నారు, మిర్చి పంటలకు వస్తున్న అనేకమైన తెగుల్లను వ్యాధులను అరికట్టడానికి రైతులు అప్పులూ చేసి పెట్టుబడీ పెట్టి పంటపండించి మార్కెట్ కి తీసుకుళ్తే రైతులకు కనీసం గిట్టుబాటు ధర కూడా లభించడం లేదు ,ఊహించని రీతిలో ధరలు పాతాళంలోకి పడిపోతున్నాయి. కొనుగోలుదారులు మరియు మార్కెట్ మాయజాలంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్న ఎలాంటి స్పందన లేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను పట్టించుకోవడం లేదు . రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర చెల్లిస్తామని రైతులకు అండగా ఉంటమని ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మిర్చి రైతుల విషయంలో చేతులెత్తేసింది... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి ధరల విషయంలో ముందు చూపు లేకుండా వ్యవహరిస్తున్నాయి గత ఏడాది రైతులు పండించిన మిర్చి కోల్డ్ స్టోరేజీలో ఉన్నదని



తెలిసి కూడా ఈ సంవత్సరం రైతులకు మద్దతు ధర రావడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రభుత్వ యొక్క నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనబడుతుంది... గత రెండు నెలలుగా మిర్చి రైతులు మద్దతు ధర లేక అల్లాడుతున్నారు మార్కెట్లో వ్యాపారస్తులు కొనుగోలు చేయడం లేదు,మీర్చిదరలు పడిపోతున్నవి అని మీడియా ప్రతిపక్షాలు చెబుతున్న , రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. అంతర్జాతీయంగా నాణ్యతతో కూడిన మిర్చిని వరంగల్ మరియు తెలంగాణ జిల్లాల రైతులు పండిస్తున్నా మార్కెట్లో మిర్చికి కనీస మద్దతు ధర రాకపోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు భాధ్యత వహించాలి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి మిర్చి రైతుల కష్టాలు తెలియజేయకపోవడ%శీ%, వ్యాపారస్తులతో మార్కెట్ అధికారులతో ధరలపైన సమీక్ష చేయకపోవడమే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తున్నది. మార్కెట్లో ప్రస్తుతం మిర్చి కి లభిస్తున్న ధరతో పాటు రైతులకు అదనంగా క్వీం టాకు 10000 చెల్లించి కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను ఆదుకోవాలి.మిర్చి పండించిన రైతులు ఎవరు అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది మిర్చికి మద్దతు ధర వచ్చే విధంగా పోరాటం చేస్తుంది , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మిర్చి రైతులను ఆదుకోవాలి వారికి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

రంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):

జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, కొత్తగా ఆరోగ్య బీమా పథకాన్ని తీసుకురావాలని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టి డబ్ల్యూ జేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, మైల సైదులు డిమాండ్ చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.. తమ డిమాండ్లతో కూడిన ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, మైల సైదులు మాట్లాడుతూ%ొ%

జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్నరన్నారు. చాలీ చాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. కనీస సమస్యలను పరిష్కరించకుండా ఏండ్ల తరబడి జాప్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలన్నారు. జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే కొత్త విధానం ద్వారా ఇండ్ల స్థలాలు



ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలన్నారు. మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ తమ సమస్యలపై విన్నవించారు.. స్పందించిన కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం నిబంధనలు ప్రకారం అన్నీ ప్రయివేటు విద్యాసంస్థల్లో 50 శాతం రాయితీ ఇచ్చేలా చూడాలని డీఈవో ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తక్షణమే అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నర్సింహా రెడ్డి, ఆంజనేయులు, నరేష్, మల్లేష్, శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్ కి దేహశుద్ధి

**- పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు**

శంకర్ పల్లి ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):

మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెల తాడు తెంపుకొని పారిపోతున్న చైన్ స్నాచర్ ను పట్టుకుని గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. ఈ సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తపల్లి గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. బాధితులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ొ% శంకర్ పల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కలివేముల సులోచన ప్రతి రోజు మాదిరిగా మాణికేశ్వరి మాత దేవాలయానికి సమీపంలో కల్లు అమ్ముకొని జీవనం సాగిస్తుంది. సోమవారం కూడా కల్లు అమ్ముకునేందుకు దుకాణంలో కూర్చోగా మోటార్ బైక్ పై ఓ యువకుడు వచ్చి దుకాణం ముందు బైక్ ను ఆపాడు. ఆమె ఒంటరిగా ఉండటం తో నేరుగా దుకాణం లోకి ప్రవేశించి ఆమె మెడలో నుంచి బంగారు పుస్తెలతాడు లాక్కునేందుకు ప్రయత్నించగా ఆమె పెద్దగా శబ్దం చేస్తూ అరిచింది. దీంతో చుట్టుపక్కల పొలాల్లో ఉన్న అదే గ్రామానికి చెందిన మహమ్మద్



అబీబ్ మరికొందరు కలిసి వెంబడించారు. వాడిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే శంకర్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగను అదుపులోకి తీసుకొని వివరాలు సేకరించారు. మహిళ మెడలోంచి 3.5 తులాల బంగారు పుస్తెల తాడు దొంగిలించిన యువకుడు పక్కనగల చేవెళ్ల మండలం ఖానాపూర్ మురళిగా పోలీసులు గుర్తించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నేరస్తుడిని పట్టుకున్న యువకులను సీఐ అభినందించారు.

# అసైన్డ్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని అరికట్టాలి....

**-ఎలాంటి అనుమతులు లేకుండా ప్లాట్ చేసి అమ్మే భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**

**-దుర్వినియోగం అవుతున్న అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాదీన పరుచుకోవాలి**

**-ప్రభుత్వ అసైన్డ్ భూముల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం పూనుకోవాలి**

**-ఎంసిపిఐ యు ఆధ్వర్యంలో ఆర్డీవో తహసిల్దార్లకు మెమోరాండం**

నర్సంపేట,ఫిబ్రవరి 24(ప్రజా క్షేత్రం):

నర్సంపేట లో గల ప్రభుత్వ అసైన్డ్ భూములను దొడ్డి దారిన ఆక్రమించి ప్రభుత్వ నిబంధనలను అధిక్రమించి పేద మధ్యతరగతి ప్రజలను నమ్మించి అమ్మకాలకు కొనుగోళ్లకు పాల్పడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ అసైన్డ్ భూములను రక్షించేందుకు ప్రభుత్వ యంత్రాంగం పూనుకోవాలని ఎంసిపిఐ యు రాష్ట్ర కమిటీ సభ్యులు కన్నం వెంకన్న గుండెబోయిన చంద్రయ్య వంగల రాగసుధ డిమాండ్ చేశారు. లేకపోతే ఎర్రజెండా ఆధ్వర్యంలో పేదలు అట్టి భూముల రక్షణకై పోరు బాట పట్టక తప్పదని హెచ్చరించారు. సోమవారం ఎంసీపీఐ యు ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 111 లోని మాదన్నపేట రోడ్డులో గల అసైన్డ్ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా భూమి



చదును చేస్తూ క్రయవిక్రయాలకు ప్రయత్నిస్తున్న స్థలాన్ని రక్షించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డిఓ, తహసిల్దార్ల వద్ద ఆందోళన చేసి మెమోరాండం ఇచ్చారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాటి ప్రభుత్వం పేదలకు మరియు సేవకులకు జీవనభృతి కోసం ప్రభుత్వ భూములను అసైన్ చేసి ఇస్తే అట్టి భూములను కొంతమంది అనర్హులు దుర్వినియోగం చేస్తూ దళారులకు క్రయవిక్రయాలకు పాల్పడుతూ ప్రభుత్వం ఆశించిన ప్రయోజనాలను తుంగలో తొక్కుతున్నారని 1977 అసైన్డ్ యాక్ట్ ను విస్మరిస్తున్నారని ఈ క్రమంలో విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూములు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని వ్యవసాయం చేయడం కోసం ఇచ్చిన భూమిని దశాబ్దాల తరబడి బీడు బడి ఉన్న రెవిన్యూ యంత్రాంగం పట్టించుకోకపోవడం అట్టి భూములను స్వాధీన పరచుకోకపోవడం జరుగుతున్నదని రక్షించాల్సిన రెవిన్యూ యంత్రాంగవే కబ్జాదారులకు వంత పాడుతున్నట్టు కనబడుతున్నదని పేదలు నిలువ నీడ కోసం గుడిసెలు వేసుకుంటే నిర్ధాక్షిణ్యంగా తొలగించి కేసులు పెట్టే ప్రభుత్వ యంత్రాంగం అంగ అర్థ రాజకీయ అధికార బలం ఉన్నవారికి మాత్రం అండగా నిలవడం జరుగుతుందని ఇంతకంటే అప్రజస్వామికం మరొకటి లేదని అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాలని కోరితే నాన్చివేత ధోరణి ప్రదర్శించడం అధికారులకు తగదని ఇప్పటికైనా మాదన్నపేట రోడ్డు 111 సర్వే నెంబర్లో చట్టాలను ఉల్లంఘించి ఎలాంటి అనుమతులు లేకుండా భూములను చదును చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పాల్పడుతున్న కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎర్రజెండా ఆధ్వర్యంలో అట్టి భూమిరక్షణకు పూనుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం సిపీఐయు నాయకులు భైరబోయిన నర్సయ్య, ఎండి పాషా, అస్గర్, చొప్పరి పద్మ, చింతకింది మనమ్మ, గోనెల అనిత, పెండ్యాల సరిత, మురహరి సరోజన, పద్మ, సాంబ, అరుణ, సంపూర్ణ, నాగమణి, శివ నాగరాజు, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ బోర్డు మీటింగ్ కు హాజరైన రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు కమిటీ సభ్యులు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్







ఖమ్మం,ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):

తెలంగాణ అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రివర్యులు,వన్యప్రాణుల సంరక్షణ బోర్డు వైస్ చైర్మన్ కొండా సురేఖ నేతృత్వంలో నిర్వహించిన రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు మీటింగ్ కు హాజరైన రాష్ట్ర వన్యప్రాణుల బోర్డు కమిటీ సభ్యులు గౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఈ సమావేశంలో అనేక అంశాలపై చర్చించిన గౌరవ సభ్యులు..వివిధ అటవీ ప్రాంతాల్లో నాలుగు మొబైల్ టవర్లు నిర్మించాలని, ఇతర ప్రతిపాదనలకు సానుకూలం.. కావాలి టైగర్ రిజర్వ్ యొక్క బఫర్ ఏరియాలో పంచాయతీ రోడ్ల నిర్మాణం కోసం సవరించిన ప్రతిపాదనలు ఆమోదం.. బీఎస్ఎన్ఎల్ 4%+% మొబైల్ సెల్ టవర్లు అంశంలో ఈ ఐదు ప్రతిపాదనలపై ఎస్ బీ డబ్ల్యూ ఎల్ సమావేశంలో చర్చ.. గిరిజనుల తరలింపు ఎలా చేస్తున్నారో అడిగి తెలుసుకున్న మంత్రి సురేఖ వారిని వేరే ప్రాంతాలకు తరలిస్తే ప్రాంతాలకు తరలిస్తున్నారా? అని నిలదీత..సంబంధిత చట్ట ప్రయోజత ప్రాంతాలకే తరలిస్తున్నట్లు అధికారులు వివరణ..అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులను రక్షించే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశం.. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గిరిజనులకు ఆర్ఓఎఫ్ పట్టాల గురించి సమావేశంలో మాట్లాడటం జరిగింది.. రాత్రిపూట భారీ వాహనాలను అటవీ రోడ్ల నుంచి అనుమతి ఇవ్వద్దని మంత్రివర్యులు సూచన..

## భీంగల్ పట్టణంలోని బస్టాండ్ లో తోపుడు పండ్ల బండ్లు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పెట్టుకోవాలి:మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్





భీంగల్, ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):

భీంగల్ పట్టణంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ పట్టణంలోని పలు టిఫిన్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న అపరిశుభ్రతంగా ఉన్న టిఫిన్ సెంటర్ లకు వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరిగింది.

ముఖ్యంగా పాత బస్టాండ్ లో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న పండ్ల బండ్లను క్రమబద్ధీకరణలో ఉంచుకోవాలని పండ్ల యజమానులకు సూచించారు. తప్పనిసరిగా పండ్ల బండ్లను సక్రమంగా పెట్టుకోవాలన్నారు.ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదన్నారు. రోడ్లపై ఎటువంటి దుకాణాలు ఏర్పాటు చేయరాదని తోపుడు పండ్ల బండ్ల యజమానులకు సూచించారుఈ తనిఖీలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన ప్రమాదం డీకే అరుణమ్మ క్షేమం



ఎవరూ ఆందోళన పడొద్దు.. నేను బాగానే ఉన్నాను. కారు ప్రమాద వార్తలపై ఎంపీ డికె.అరుణ క్లారిటీ ఎల్లారెడ్డి లో ఎన్నికల ప్రచారం ముగించుకుని వస్తున్న సమయంలో హైవే మీద మాసాయిపేట దగ్గర ముందుగా వెళ్తున్న కారు సడన్ గా మా కాన్వాయ్ లోకి వచ్చిన ట్రాక్టర్ ను ఢీకొట్టడంతో వెనుక ఉన్న మా కారు ముందు కారును ఢీ కొట్టడం జరిగింది. ఈ ఘటనలో ముందున్న కారులోని వాళ్లకు గాని.. మాకు గాని ఎలాంటి ప్రమాదం జరగలేదు కార్యకర్తలు, ఎవరు ఆందోళన పడొద్దు డీకే అరుణమ్మ

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి....

నర్సంపేట,ఫిబ్రవరి24, (ప్రజాక్షేత్రం):
మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట లోని ఆర్డిఓ కి ప్రతినిధి వర్గముగా వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్లపైడి వారు మాట్లాడుతూ. వరంగల్ జిల్లాలో నర్సంపేట లో మిర్చి పంటను విరివిగా సాగు చేయడం జరుగుతున్నది మిర్చి రైతులు నారు పోసి, మిర్చి పంటను నాటి నప్పటి నుండి ఆ పంటలకు వస్తున్న చీడపీడలను అరికట్టుటకు నిరంతరం పురుగుమందులను పిచికారి చేయటం జరుగుచున్నది. అలాగే ఆ పంటను ఏపుగా ఎదుగుదల కోసం ఎరువులు వేయటం జరుగుతుంది. ఈ విత్తనాలకు ఎరువులకు పురుగుమందులకు కంపనీలకు తమ ఇష్టానుసారం ధరలు పెంచుకొని రైతులను నిలువునా నష్టపరుచుతున్నారు. మిర్చి పంటను సాగు చేయుటకు రైతులు ఎన్నో కష్టనష్టాలను భరిస్తూ వివిధ రకాల రోగాల నుండి పంటను రక్షించుకుని మిర్చి పంటను సాగు చేస్తే చివరికి పంట చేతికి వచ్చే సమయంలో ఏదో ఒక రకమైన అంతుచిక్కని వైరస్ సోకి పూర్తిగా పంట నష్టపోవడం జరుగుచున్నది గత ఆరు ఏడు సంవత్సరములుగా



ఈ పరిస్థితి కొనసాగుతున్నది. ఇలాంటి అంతు చిక్కని వైరస్లను అరికట్టుటకు మన దేశంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వాలు విఫలమైనాయి ఇన్నింటి మధ్య చివరికి పంటను పండించి రైతు మిర్చి పంటను వరంగల్ వ్యవసాయ మార్కెట్ కు తీసుకువస్తే వ్యవసాయ మార్కెట్ లోని అర్థిదారులు, వ్యాపారస్తులు కుమ్మక్కై రైతుల పంటలకు కనీస ధరలు పెట్టకుండా నిలువునా ముంచుతున్నారు. అర్థిదారులు అర్థి కమిషన్ పేరుతో 5% తీసుకున్నాను మార్కెట్ అధికారులు నిమ్మకు నీలెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారే తప్ప రైతుల సంక్షేమం కోసం ఏం మాత్రం కూడా ఆలోచించటం లేదు. మిర్చి రైతులు సుమారుగా ఒక ఎకరాకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు కూలీలతో కలిపి ఎకరాకు 1,50,000 నుండి 2 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరుగుతున్నది. రైతులు చేసే ఈ పెట్టుబడులకు కనీసం బ్యాంకులు, ప్రభుత్వాలు సహకరించడం లేదు దీనితో ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడితే కనీస ధర లేకపోవడంతో మిర్చి రైతులు ఈరోజు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి నేడు నెలకొంది కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి మిర్చి ని ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ పర్మిషన్ ఇచ్చి రైతుల పెట్టుబడులను దృష్టిలో ఉంచుకొని రైతుల మిర్చికి గిట్టుబాటు ధర నిర్ణయించి ప్రభుత్వాలే కొనుగోలు చేసి మిర్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్, బర్ల గౌరయ్య, ఎల కంటి చిన్న కుమారస్వామి, అజ్మీర శివరాం, అజ్మీర ఫుల్ సింగ్, బక్కతట్ల శోభ, భాష బోయిన అనిత, బొనగిరి రామ్మూర్తి, రాజు, అందే లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ అధ్యక్షుడిగా ఎల్లవేణి రమేష్

కరీంనగర్ ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):



మండలంలోని పెద్ద లింగాపురం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎల్లవేణి రమేష్ ను మండల ముదిరాజ్ నూతన సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి కోసం నిరంతరం పోరాటం చేస్తూ జాతి ప్రయోజనాల్ని ముందుకు తీసుకెళ్తానని జనాభా దామాషా ప్రకారం మనకు రావాల్సిన రిజర్వేషన్ల ప్రతిపత్తికి పాటుపడతానని తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ కులబాంధవ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన రమేష్ కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా మత్స్యశాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం, ముదిరాజ్ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు గొడుగు నర్సయ్య, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు కూనవేని బాలరాజు, ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు కంకటి ప్రభాకర్,పల్లె రాజశేఖర్, ఎంద్ర చందన్, రేగుల కార్తీక్ మరియు మండల వివిధ గ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు, యువత పాల్గొన్నారు.


## జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి..

మేడ్చల్ ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):
జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ డబ్ల్యూ జేఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా మేడ్చల్ మల్కాజ్ గిరి కలెక్టర్ కార్యాలయం ముందు ప్లకార్డులు చేబూని ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, కొత్త అక్రిడేషన్, హెల్త్ కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే మీడియాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. మేడ్చల్ జిల్లా కోశాధికారి బెలిదే అశోక్ మాట్లాడుతూ..ఇండ్ల స్థలాల విషయంలో సర్కారు ప్రత్యేక చొరవ చూపాలి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు




రివ్యూ పిటిషన్ వేసి వాదనలు వినిపించాలన్నారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలన్నారు. మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి రోజారాణి మహిళా జర్నలిస్టులకు పనిచేసే కార్యాలయం నుంచి ఇంటి వరకు రాత్రి పూట రవాణా సదుపాయం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అనంతరం మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పటేల్ నరసింహులు యాదవ్, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు గడ్డమీద అశోక్, మల్కాజ్గిరి అధ్యక్షుడు పబ్బు మల్లేష్ గౌడ్, ఉప్పల్ అధ్యక్షుడు గంజి కృష్ణ, ప్రధాన కార్యదర్శి రామచంద్రమూర్తి, కూకట్ పల్లి నాయకులు కట్టెల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవుడికే విశ్రాంతి ఇవ్వని కల్వకుంట్ల కవిత.. అధికారుల అత్యుత్సాహం..



డోర్నకల్ ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత నియోజకవర్గ పర్యటనలో భాగంగా కురవి మండల కేంద్రంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ కవిత పూజలు నిర్వహించారు.ప్రతి రోజు పగలు ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు దేవుడికి విశ్రాంతి సేవా ఉంటుంది. ఈ సందర్భంగా ఆలయ తలుపులు మూసి ఉంచుతారు. సరిగ్గా అదే సమయంలో ఒకటిన్నర గంటలకు ఎమ్మెల్సీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సంబంధిత అధికారులు అర్చకుల ద్వారా ఆమెకు పట్టుచీర అందించి స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ కోడ్ నేపథ్యంలో స్వాగతం పలకడం, దేవుడి విశ్రాంతి సేవ సమయంలో దర్శించుకోవడం ప్రజలు,భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీఐపీ లకు ఒక తీరు.. సామాన్యులకు మరో తీరని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భగవంతుని వద్ద సమానత్వం ఉండదా అని ప్రశ్నిస్తున్నారు. విశ్రాంతి సేవ వేళ తలుపులు తెరిచి అర్చకులు పూజలు చేయడం, అధికారుల అత్యుత్సాహం ప్రదర్శించారని మండిపడుతున్నారు. ఆలయ ఈవో సత్యనారాయణ వివరణ కోరగా.. ఆలయంలో భక్తులు ఉండడం వలన తెరిచే ఉంది. మహాశివరాత్రి పండుగ నేపథ్యంలో పనులు చేసుకుంటున్నాం. భక్తులు వచ్చినట్లే ఎమ్మెల్సీ కవిత ఆలయానికి వచ్చారు. అయ్యగార్లు పూజలు చేశారు. ఎమ్మెల్సీ కోడ్ నేపథ్యంలో అధికారులం వెళ్లలేదు.

## బోరుబావిలో పడి ఐదేళ్ల బాలుడు మృతి



కోట ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):
రాజస్థాన్‌లోని ఝలావర్ జిల్లాలో ఆదివారం బోరుబావిలో పడి 32 అడుగుల లోతులో చిక్కుకున్న ఐదేళ్ల బాలుడిని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది 16 గంటల పాటు నిర్వహించిన ఆపరేషన్ తర్వాత సోమవారం తెల్లవారుజామున బయటకు తీశారని గంగ్‌ధర్ ఎస్ డీఎస్ ఛతర్‌పాల్ చౌదరి తెలిపారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం రెస్క్యూ బృందాలు మృతదేహాన్ని బయటకు తీశాయని గంగ్‌ధర్ ఛతర్‌పాల్ చౌదరి తెలిపారు. పరీక్షల తర్వాత అక్కడికక్కడే ఉన్న వైద్య బృందం బాలుడు చనిపోయినట్లు ప్రకటించారు. ఆదివారం బాలుడు ప్రమాదవశాత్తూ బోరుబావిలో జారిపడిన గంట తర్వాత అందుబాటులో ఉన్న మార్గాలతో రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించామని చెప్పారు. బాలుడికి పైపు ద్వారా ఆక్సిజన్ సరఫరా చేయబడిందని డీఎస్పీ జైప్రకాష్ అటల్ తెలిపారు. ప్రస్తుతం పోస్ట్‌మార్టం జరుగుతోందని తెలిపారు. ఈ విషయంలో బాలుడి తల్లిదండ్రులు ప్రమాదం జరిగినట్లు ఫిర్యాదు సమర్పించారని, తదనుగుణంగా తదుపరి దర్యాప్తు కోసం కేసు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. డగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పారలియా గ్రామానికి చెందిన ప్రహ్లాద్ కుమారుడు కలులాల్ బగారియా అనే బాలుడు పొలంలోని బోరుబావిలో పడిపోయాడు. అతని తల్లిదండ్రులు పొలానికి అవతలి వైపు పనిలో ఉండగా అతను బోరుబావిలో పడిపోయాడని అధికారులు వెల్లడించారు.

## రూ. 45 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ బిల్ కలెక్టర్ మధు



శంషాబాద్ ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):
లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు బిల్ కలెక్టర్ అతని ప్రైవేట్ అసిస్టెంట్ పట్టుబడ్డ ఘటన రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని మైలార్దేవుపల్లి వార్డు కార్యాలయంలో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం%ౕ% రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో బిల్ కలెక్టర్ గా పని చేస్తున్న మధు, అతని ప్రైవేట్ అసిస్టెంట్ రమేష్ తో కలిసి మైలార్దేవుపల్లి జిహెచ్ఎంసి వార్డు కార్యాలయంలో ఓ కంపెనీకి సంబంధించిన యజమాని వద్ద రూ.45,000 లంచం తీసుకుంటూ రెడ్ అండ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కాటేదాన్ పారిశ్రామిక అవార్డు లోని ఓ కంపెనీకి సంబంధించిన యజమాని వద్ద లంచం ఇవ్వకుంటే ప్రాపర్టీ టాక్స్ ఎక్కువ చేస్తామని బెదిరించి లక్ష రూపాయలు ఇవ్వాలని బిల్ కలెక్టర్ మధు డిమాండ్ చేశాడు. తను అంత ఇచ్చుకోలేనని కంపెనీ యజమాని చెప్పి చివరకు రూ. 45 వేలకు బేరం కుదిరించుకొని, కంపెనీ యజమాని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. తనను లంచం ఇవ్వమని జిహెచ్ఎంసి బిల్ కలెక్టర్ మధు అతని అసిస్టెంట్ రమేష్ వేధిస్తున్నారని చెప్పడంతో, ఏసీబీ డి.ఎస్.పి ఆనంద్ ఆధ్వర్యంలో బృందం ఇచ్చిన సూచన మేరకు సోమవారం మైలార్దేవుపల్లి జిహెచ్ఎంసి వార్డు కార్యాలయంలో కంపెనీ యజమాని బిల్ కలెక్టర్ మధు అతని ప్రైవేట్ అసిస్టెంట్ రమేష్ కు 45,000 లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. బిల్ కలెక్టర్ మధు, ప్రైవేట్ అసిస్టెంట్ రమేష్ ఇద్దరినీ కేసు నమోదు చేసి బీసీపీ కోర్టుకు తరలించారు.

## శ్రీ ప్రాచీన ఉమామహేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నేటితో ప్రారంభం..

-నాలుగు రోజులుగా కొనసాగనున్న ప్రత్యేక శివరాత్రి బ్రహ్మోత్సవాలు.





సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 24 (ప్రజాక్షేత్రం):
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాచీన ఉమామహేశ్వర దేవాలయంలో నేటీ నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి. ఈరోజు కార్యక్రమంలో మొదట అఖండ దీపారాధన, గణపతి పూజ, జెండా పూజా, భక్తి శ్రద్దలతో స్వామివారికి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క బ్రహ్మోత్సవాలకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి – కీర్తి లు స్వామివారిని దర్శించుకుని స్వామివారికి 10116/– వేల రూపాయలు చందా విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పాలకూర్ల సతీష్ గౌడ్ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బ్రహ్మోత్సవాలకు ధన రూపేణా, వస్తురూపేనా విరాళాలు ఇచ్చిన భక్తులకు, గ్రామ ప్రజలకు, వివిధ పార్టీ నాయకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రమణా రెడ్డి కి సన్మానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో శివాలయం అధ్యక్షులు పాలకూర్ల సతీష్ గౌడ్ – శ్యామల, గౌరవ అధ్యక్షులు వీరమల్ల కేశవులు గుప్తా – వెంకట నర్సమ్మ, పాలకూర్ల యాదయ్య గౌడ్ – బాలమణి, పాలకూర్ల గిరి గౌడ్, సూరపల్లి జోహార్, పట్నం రాములు గౌడ్, సోమనబోయిన కృష్ణ కుమార్ యాదవ్, జనార్దన్ రెడ్డి, రాజయ్య, శ్రీశైలం, వెంకటేష్, లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘ అధ్యక్షుడిగా ఎల్లవేణి రమేష్



కరీంనగర్ ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):
మండలంలోని పెద్దలింగాపురం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎల్లవేణి రమేష్ ను మండల ముదిరాజ్ నూతన సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి కోసం నిరంతరం పోరాటం చేస్తూ జాతి ప్రయోజనాల్ని ముందుకు తీసుకెళ్తానని జనాభా దామాషా ప్రకారం మనకు రావాల్సిన రిజర్వేషన్ల ప్రతిపత్తికి పాటుపడతానని తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ కులబాంధవ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన రమేష్ కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా మత్స్యశాఖ చైర్మన్ చొప్పరి రామచంద్రం, ముదిరాజ్ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు గొడుగు నర్సయ్య, బీసీ మహాసభ జిల్లా అధ్యక్షుడు కూనవేని బాలరాజు, ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు కంకటి ప్రభాకర్,పల్లె రాజశేఖర్, ఎంద్ర చందన్, రేగుల కార్తీక్ మరియు మండల వివిధ గ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు, యువత పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల తిప్పలు..సహకార సంఘం ఎదుట బారులు..



జగిత్యాల ఫిబ్రవరి 24(ప్రజాక్షేత్రం):
జగిత్యాల జిల్లాలో యూరియా నిల్వల కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓవైపు జిల్లా అధికారులు ఎలాంటి కొరత లేదని చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. సోమవారం జగిత్యాల పట్టణంలోని లింగంపేట రోడ్డులో గల సహకార సంఘం ఎదుట రైతులు యూరియా కోసం బారులు తీరారు. ఎండ తీవ్రత కారణంగా లైన్ లో పాస్ పుస్తకాలు, రాళ్లు చెప్పులు మొదలైన వాటిని ఉంచి పడిగాపులు కాస్తున్నారు. గంటల తరబడి యూరియా కోసం క్యూలైన్లలో వేచి చూస్తున్నారు. అగ్రికల్చర్ ఆఫీసర్లు యూరియా కొరత లేకుండా అవసరమైన మేర అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలోని కొన్ని మండలాల్లో రైతుల ఆధార్ కార్డులు తీసుకుని యూరియా బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. యూరియా కొరత, బ్లాక్ లో ఎక్కువ అమ్మడం పట్ల అధికారులు ఎలా స్పందిస్తారు అనేది చూడాల్సి ఉంది.



# జీలకర్రతో ఆ సమస్యలన్నిటికీ చిటికెలో రిలీఫ్..

జీలకర్ర భారతీయ వంటశాలలలో ప్రధానమైన మసాలా దినుసు. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన జీలకర్రను ఎన్నో రకాల సమస్యలకు విరుగుడుగా తీసుకుంటారు. ఇనుము, మెగ్నీషియం, కాల్షియం వంటి ముఖ్యమైన పోషకాలు ఇందులో సమృద్ధిగా ఉంటుంది. ఇందులో థైమోల్, కుమినాల్డిహైడ్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. జీర్ణ సమస్యలను తగ్గించే యాంటీఆక్సిడెంట్ లక్షణాల కారణంగా దీనిని శతాబ్దాలుగా సాంప్రదాయ వైద్యంలో ఉపయోగిస్తున్నారు. జీలకర్రపై 2023లో జరిపిన ఒక అధ్యయనంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలను కనుగొన్నారు. జీలకర్ర వల్ల బరువు తగ్గడం, చర్మ ఆరోగ్యం, జీర్ణ ఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణ, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలకు కూడా చెక్ పెట్టేంత అద్భుతమైన ప్రయోజనాలున్నాయని కనుగొన్నారు. జీలకర్ర గింజలు యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ ప్రభావాలు, క్యాన్సర్ నిరోధక లక్షణాలను అధికంగా కలిగి ఉన్నాయి. జీర్ణక్రియ, రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్ స్థాయిలపై ఇవి ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతున్నాయని తేలింది. జీలకర్రను ఆహారంలో చేర్చుకోవడం అంటే మొత్తం ఆరోగ్యాన్ని గాఢిలో పెట్టుకోవడమే అని పరిశోధకులు తెలిపారు. అధ్యయనం ఫలితాలను ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అండ్ హెల్త్ సైన్సెస్‌లో ప్రచురించారు.

వీటి నుంచి పూర్తి బెనిఫిట్స్ పొందడానికి వీటిని పచ్చివే నోటిలో వేసుకుని నమలొచ్చు. లేదా నీటిలో మరిగించుకుని కూడా తీసుకోవచ్చు. రెండి పద్ధతులు రెండు విభిన్న ప్రయోజనాలను అందిస్తాయి. జీలకర్రను నమలడం వల్ల లాలాజలం ఉత్పత్తి పెరుగుతుంది. జీర్ణక్రియను నేరుగా ప్రేరేపిస్తుంది. లాలాజలంలో విడుదలయ్యే ఎంజైమ్‌లు ఆహారాన్ని మరింత సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి. కడుపు ఉబ్బరం, అజీర్ణాన్ని తగ్గిస్తాయి. జీలకర్ర నమలడం వల్ల నోటి ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. జీలకర్రలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి నోటి బాక్టీరియాతో పోరాడటానికి, దుర్వాసన చిగుళ్ల ఇన్ఫెక్షన్లను తగ్గించడానికి సహాయపడతాయి. నమలడం వల్ల చిగుళ్లలో రక్త ప్రసరణ కూడా పెరుగుతుంది, మొత్తం నోటి ఆరోగ్యానికి ఇది తోడ్పడుతుంది. మీరు మార్నింగ్ సిక్‌నెస్‌తో ఇబ్బంది పడుతుంటే, జీలకర్ర మీకు మంచి ఔషధం. ఇందులోని సుగంధ సమ్మేళనాలు వికారం, మార్నింగ్ సిక్‌నెస్ నుండి త్వరగా ఉపశమనం కలిగిస్తాయి. వీటిని నోటితో నమలడం వల్ల కడుపు నొప్పి తగ్గుతుంది, వాంతులు నివారించబడతాయి.

# బెండకాయ-నిమ్మరసంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

బెండకాయ-నిమ్మరసం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే సహజమైన డ్రింక్. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. డయాబెటిస్ నియంత్రణ, టాక్సిన్ల తొలగింపు, చర్మ ఆరోగ్యాన్ని పెంపొందించడం, రోగనిరోధక శక్తిని పెంచడం వంటి అనేక లాభాలను అందిస్తుంది. రోజూ ఈ డ్రింక్ తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మంచిది. ఉదయాన్నే బెండకాయ-నిమ్మరసం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బెండకాయలో ఉన్న ఫైబర్, నిమ్మరసంలో ఉన్న విటమిన్ C, యాంటీఆక్సిడెంట్లు కలిసి శరీరానికి సహజమైన పరిష్కారాలను అందిస్తాయి. ఇది తేలికగా తయారు చేసుకోవచ్చు. ప్రతిరోజూ తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. జీర్ణ సమస్యలు ఉన్నవారికి బెండకాయ-నిమ్మరసం మంచి పరిష్కారంగా పని చేస్తుంది. బెండకాయలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచి, మల సరిణులను సులభతరం చేస్తుంది. బెండకాయలో ఉండే లేయర్ జీర్ణశక్తిని పెంచుతూ పేగుల ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. అదే విధంగా నిమ్మరసంలో ఉండే సిట్రిక్ యాసిడ్ జీర్ణక్రియలో ఎంజైమ్లను ఉత్తేజితం చేస్తూ శరీరానికి అవసరమైన పోషకాలను సులభంగా శోషించడానికి సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బెండకాయ-నిమ్మరసాన్ని ఉదయాన్నే తీసుకుంటే సహజ మార్గంలో బరువు తగ్గవచ్చు. బెండకాయ తక్కువ కేలరీలతో ఉన్నా ఎక్కువ ఫైబర్‌తో ఆకలిని తగ్గిస్తుంది. దీని వల్ల మితమైన ఆహారం తీసుకోవడం, అన్‌నెసెసరీ స్నాకింగ్‌ను నివారించవచ్చు. పెక్టిన్ అనే ఫైబర్ చక్కెరను నెమ్మదిగా శోషించి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. నిమ్మరసంలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు మెటబాలిజాన్ని వేగవంతం చేసి శరీరంలోని అదనపు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. డయాబెటిస్ బాధితులకు బెండకాయ-నిమ్మరసం మంచి పరిష్కారం అవుతుంది. బెండకాయలోని సహజమైన పదార్థాలు ఆహారంలో చక్కెర శోషణను తగ్గించి గ్లూకోజ్ స్థాయిలను



నియంత్రించడంలో సహాయపడతాయి. అలాగే నిమ్మరసం ఇన్సులిన్ సెన్సిటివిటిని మెరుగుపరచి రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యంగా ఉంచుతుంది.

శరీరంలో ఉన్న హానికరమైన పదార్థాలను కిడ్నీలు బయటకు పంపుతాయి. బెండకాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు కిడ్నీని రక్షిస్తాయి. నిమ్మరసం సహజమైన మూత్రవిసర్జకంగా పనిచేసి శరీరంలోకి వచ్చే రసాయనాలు, హానికర పదార్థాలను బయటకు పంపిస్తుంది. ప్రతి రోజూ ఈ డ్రింక్ తీసుకుంటే శరీరం హైడ్రేటెడ్‌గా ఉండి డిటాక్స్ జరుగుతుంది. చర్మ కాంతి కోసం ఖరీదైన స్కిన్‌కేర్ ఉత్పత్తులు అవసరం లేదు.

# మహిళల ఆరోగ్యానికి మేలు చేసే పండ్లు..

30 ఏళ్లు దాటిన మహిళలు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన పండ్లను తీసుకోవాలంటున్నారు వైద్యులు. ఈ పండ్లు తమ ఆహారంలో చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి ఒక్కరికీ వయస్సు పెరగడం సహజం. అయితే శరీరానికి అవసరమైన పోషకాలు సమృద్ధిగా అందితే వయస్సు ప్రభావం తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా 30 ఏళ్లకు పైబడిన మహిళలు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల హార్మోన్ల అసమతుల్యత, బలహీనత, ఎముకల సమస్యలు, చర్మ సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచుకోవచ్చు. ఈ వయస్సులో ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు కొన్ని రకాల పండ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రోజుకు ఒక యాపిల్ తింటే డాక్టర్ అవసరం ఉండదు అని ప్రముఖంగా చెబుతారు. యాపిల్‌లో ఉన్న పెక్టిన్ అనే పీచు పదార్థం కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుంది. అధిక ఫైబర్ కంటెంట్ వల్ల ఆకలి వేయకుండా నియంత్రించబడుతుంది. దీనివల్ల



అధిక బరువును అదుపులో ఉంచుకోవచ్చు. జామ పండు విటమిన్ Cలో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరానికి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పొటాషియం, పీచు పదార్థం అధికంగా ఉండడం వల్ల గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అంతేకాకుండా నెలసరి సమస్యల నివారణకు సహాయపడే గుణాలు కూడా జామలో ఉంటాయి. బొప్పాయిలో విటమిన్ A, C, ఫోలేట్, ఇతర ఫైటో కెమికల్స్ అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులోని పపెయిన్ ఎంజైమ్ జీర్ణక్రియను మెరుగుపరిచి, అజీర్ణం, మలబద్ధకం సమస్యలను నివారించేందుకు సహాయపడుతుంది. బొప్పాయిలో ఉండే బీటా కెరోటీన్ గుండె సంబంధిత వ్యాధుల ముప్పును తగ్గించడంలో సహాయపడుతుంది. వీటిని వారానికి మూడుసార్లు తింటే ఎముకల బలహీనత తగ్గి జాయింట్ల నొప్పులు తగ్గుతాయి. షుగర్ లేకుండా చెర్రీ జ్యూస్ తీసుకోవడం వల్ల నరాల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాలు అందుతాయి. ఆవకాడో మోనోఅన్‌శాట్యురేటెడ్ కొవ్వులు అధికంగా కలిగి ఉండటం వల్ల గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. మధ్యాహ్న భోజనంలో సగం ఆవకాడో తినడం వల్ల ఆకలి నియంత్రణగా ఉండి ఎక్కువ తినకుండా ఉంటుంది. అంతేకాకుండా ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని సమతుల్యం చేసేందుకు సహాయపడుతుంది. టమాటాలు కేవలం కూరగాయలు మాత్రమే కాకుండా పండ్ల కోవలోనూ ఉంటాయి. ఇవి మహిళల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో ఉండే లైకోపీన్ హార్మోన్ల సమతుల్యతను కాపాడటానికి సహాయపడుతుంది. తరచుగా టమాటాలను తినే మహిళలు చర్మం మృదువుగా, ఆరోగ్యంగా ఉంటుందని పరిశోధనల్లో తేలింది.

# కాల్షియం పెంచే రిచ్ ఫుడ్స్..!

వయసు పెరిగిన తర్వాత ఎక్కువ మంది మహిళలు ఎదుర్కొనే ప్రధాన సమస్య కాల్షియం లోపం. దీనిని నిర్లక్ష్యం చేయడం వల్ల పెద్ద సమస్యలు ఎదురవుతాయి. ఈ సమస్యను తగ్గించడానికి సహాయపడే ఆహారాలు చాలానే ఉన్నాయి. 50 ఏళ్లకు పైబడిన మహిళలు తప్పక తీసుకోవలసిన 3 సహజమైన ఆహారాలు శరీరంలో కాల్షియం లోపాన్ని తగ్గించడానికి సహాయపడతాయి. వీటిని ఆహారంలో చేర్చడం ద్వారా కాల్షియం సమస్యను సులభంగా పరిష్కరించుకోవచ్చు. శరీరంలో కాల్షియం ఎముకలు, పళ్లకు అవసరం. దీనివల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. శరీరంలో 99 శాతం కాల్షియం ఎముకలు, పళ్ళలో నిల్వ అవుతుంది. మిగిలిన 1 శాతం రక్తం, నరాలలో ఉంటుంది.

ఇది మన ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమైనది. రోజుకు 1000 మిల్లిగ్రాములు కాల్షియం అవసరం అని పెద్దవారికి సూచిస్తారు. కొందరికి మరింత ఎక్కువ అవసరమవుతుంది. ముఖ్యంగా వయసు పెరుగుతున్నప్పుడు. వయసు పెరిగినప్పుడు, థైరాయిడ్, జుట్టు ఊడటం, మోకాళ్ళ నొప్పి, హార్మోన్ సమస్యల వల్ల కాల్షియం లోపం తలెత్తుతుంది. అలాగే విటమిన్ D లేకపోవడం కూడా కారణం అవుతుంది. విటమిన్ D శరీరంలో కాల్షియం బాగా శోషణం అవ్వడానికి సహాయం చేస్తుంది. విటమిన్ D లేకపోతే కాల్షియం సమర్థవంతంగా పనిచేయదు. ప్రతి రోజూ 20 నిమిషాలు సూర్యరశ్మిలో కూర్చోవడం వల్ల విటమిన్ D పొందవచ్చు. ఉసిరికాయలో విటమిన్ C, ఐరన్, కాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా చేస్తుంది. శరీరంలో కాల్షియం శోషణను మెరుగుపరుస్తుంది. మునగాకులో కాల్షియం, ఐరన్, విటమిన్ A, C, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. మునగాకాయల్లో శరీర వికాసానికి అవసరమైన ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. అందులో కాల్షియం చాలా ముఖ్యమైనదిగా భావిస్తారు. ఆరోగ్యానికి మంచిదిగా ఉండటానికి ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో 1 టీ స్పూన్ మునగాకు పొడిని తీసుకోండి. ఒక టీ స్పూన్ నువ్వులను తీసుకుని వేయించండి. తర్వాత వాటిని ఒక టీ స్పూన్ బెల్లం, కొద్దిగా నెయ్యితో కలిపి లడ్డూ తయారు చేసుకోండి. ఈ ఆరోగ్యకరమైన లడ్డూని క్రమంగా తింటే శరీరంలో కాల్షియం స్థాయిలు మెరుగుపడతాయి.



# ఒక్క జామ పండుతో ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా..!



మన శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందించే పండ్లలో జామపండ్లు ఒకటి. ఈ రుచికరమైన జామ పండ్లను మీ ఫుడ్ డైట్ లో చేర్చడం వల్ల అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు వైద్య నిపుణులు. జామ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది మన శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఇది శరీరానికి ఉన్న రక్షణ శక్తిని పెంచుతుంది. ఆరెంజ్ లోని విటమిన్ సి కంటే జామలో నాలుగురెట్లు ఎక్కువగా ఉంటుంది. అలాగే జామ శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి రక్షించే ఉత్తమమైన యాంటీఆక్సిడెంట్లలో ఒకటిగా ఉంది. జామ పండ్లలో ఉన్న ఫైబర్ మంచి జీర్ణ సంబంధ ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది జీర్ణ సమస్యలు, మలబద్ధకం వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అదనంగా జామలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది కాబట్టి ఇది రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. దీనితో పాటు ఇది షుగర్ ఉన్నవారికి మంచి పండు.

జామ పండ్లలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యానికి ముఖ్యమైనది. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే కంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది. వయస్సు పెరిగే కొద్దీ కంటి చూపు తగ్గే సమస్యను నివారించేందుకు జామ జ్యూస్ తాగడం ఉపయోగకరంగా ఉంటుంది. జామలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జామలో ఉన్న పొటాషియం, ఫైబర్ గుండె ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. గుండెజబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ప్రతి రోజూ ఒక జామ పండు తింటే సరిపోతుంది. ఒక జామ పండులో, ఒక అరటిపండులో సమానమైన పొటాషియం ఉంటుంది. జామలో సమృద్ధిగా ఉండే మాంగనీస్, ఆహారం నుంచి ఇతర ముఖ్యమైన పోషకాలను శరీరం బాగా గ్రహించేందుకు సహాయపడుతుంది. జామలో ఉండే మరో ముఖ్యమైన ప్రయోజనం ఫోలేట్ అనే ఖనిజం గర్భధారణకు సహాయపడుతుంది. 100 గ్రాముల జామ పండులో 68 కేలరీలు, 8.92 గ్రాముల చక్కర మాత్రమే ఉందని నిపుణులు చెబుతున్నారు. జామ పండ్లను తగిన పరిమాణంలోనే తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# బొప్పాయి ఆకుల రసం తాగితే ఏమవుతుంది..



బొప్పాయిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్న విషయం అందరికీ తెలుసు. బొప్పాయి ఆకులలో అవసరమైన పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు, బయోయాక్టివ్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకులలో అసిటోజెనిన్లు ఉంటాయి. ఇవి కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడంతో సహాయపడతాయి. బొప్పాయిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయన్న విషయం అందరికీ తెలుసు. వీటిలోని పోషకాలు జీర్ణక్రియకు, మొత్తం ఆరోగ్యానికి సహాయపడతాయి. కానీ, బొప్పాయి ఆకుల ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసా? బొప్పాయి ఆకులలో అవసరమైన పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు, బయోయాక్టివ్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి.

అవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. 100 గ్రాముల బొప్పాయి ఆకులలో 255-40 కేలరీలు, 8-100 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 2-4 గ్రాముల ప్రోటీన్, కొవ్వు ఉంటాయి. అవి విటమిన్లు A, C, K, B, కంప్లెక్స్ (B1, B2, B3, B5, B6, ఫోలేట్) లలో కూడా సమృద్ధిగా ఉంటాయి. అదనంగా ఇందులో ఇనుము, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, భాస్వరం. జింక్ పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకులను తినడానికి ఉత్తమ మార్గం ఏమిటంటే వాటిని నీటిలో మరిగించి తీసుకోవడమే. మీరు మరిగించిన బొప్పాయి ఆకుల రసాన్ని వారానికి మూడు సార్లు మాత్రమే తీసుకోవాలి. కానీ ఇది వ్యక్తిగత ప్రాతిపదికన మారవచ్చు. బొప్పాయి ఆకుల సారం తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఈ ఆకులలో విటమిన్ సి, విటమిన్-ఇ వంటి వివిధ ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇది శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తుంది. కణాల నష్టాన్ని నివారిస్తుంది. బొప్పాయి ఆకులను మరిగించిన నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించవచ్చు. కణాలను దెబ్బతినకుండా కాపాడవచ్చు. బొప్పాయి ఆకు నీటిలో రసంలో యాంటీఆక్సిడెంట్లు గుండె జబ్బులు, మధుమేహం, కొన్ని రకాల క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.





# త్రిషతోనే కాదు ఆమె కుమార్తెతోనూ సినిమా స్కూల్‌కు వెళ్తా

సినిమా అనే స్కూల్‌కు హీరోయిన్ త్రిషతోనే కాదని, ఆమె కుమార్తెతో కూడా కలిసి వెళ్తానని ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ అన్నారు. చెన్నైలో తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో కమల్ హాసన్, త్రిష పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'థగ్‌లైఫ్' మూవీలో కమల్‌తో కలిసి నటించిన అనుభవంపై త్రిష స్పందిస్తూ.. 'థగ్‌లైఫ్' చిత్రంలో నటించడం గొప్ప అనుభవంగా భావిస్తున్నా అన్నారు. కమల్ హాసన్ వద్ద అనేక విషయాలు నేర్చుకున్నానని, ఆయనతో కలిసి ఒక పాఠశాలకు వెళ్ళిన అనుభూతిని పొందానని త్రిష చెప్పారు. ఆ స్కూల్‌లో అనేక విషయాలు తెలుసుకున్నాని తెలిపారు. ఈ సందర్భంగా కమల్ స్పందిస్తూ.. 'నిజమే.. నేను త్రిషతో కలిసి స్కూల్‌కు వెళ్ళాను. అక్కడ అనేక విషయాలు నేర్చుకున్నాం. గురుస్థానం అనేది నాకొద్దు. అది దివంగత కే బాలచందర్‌తోనే ఉండిపోనివ్వండి' అన్నారు. తాను ఎల్లవేళలా ఒక విద్యార్థిగానే ఉండేందుకు ఇష్టపడతానని, త్రిషతో కలిసి స్కూలుకు వెళ్ళా నని కమల్ చెప్పారు. ఆ తరువాత ఆమె కుమార్తెతో కూడా పాఠశాలకు వెళతానని అన్నారు. సినిమా అనేది చాలా పెద్దదని, తాను 5వ తరగతి వరకు మాత్రమే నేర్పించగలనని వ్యాఖ్యానించారు. పీహెచ్‌డీ స్థాయికి నేను నేర్పించలేనని, ఆ స్థాయిలో నేను నేర్చుకోలేదని అన్నారు. సినిమా అనేది అనేక విషయాల సమ్మేళనమని పేర్కొన్నారు.

# 'మజాకా' ట్రైలర్‌లో పీపుల్స్ స్టార్.. తప్పు సరిచేసుకున్న సందీప్

త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో సందీప్ కిషన్ రీతూ వర్మ జంటగా నటిస్తున్న చిత్రం 'మజాకా'. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం శివరాత్రి కానుకగా ఈ నెల 26న విడుదల కానుంది. అయితే, తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు. నేను లోకల్,హలో గురు ప్రేమకోసమే,సినిమా చూపిస్త మావ ,ధమాకా వంటి సినిమాలతో దర్శకుడిగా త్రినాథరావుకు మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పుడు ఆయన నుంచి మజాకా మూవీ వస్తుండటంతో ప్రేక్షకులలో మంచి అంచనాలే ఉన్నాయి. తాజాగా విడుదలైన మజాకా ట్రైలర్ టైటిల్ కార్డ్‌లో హీరో సందీప్ కిషన్‌కు 'పీపుల్స్ స్టార్' అనే ట్యాగ్‌లైన్ చేర్చారు. పీపుల్స్ స్టార్ అంటే ఎవరికైనా వెంటనే గుర్తుకొచ్చే పేరు ఆర్. నారాయణమూర్తి అని తెలిసిందే. దీంతో ఈ విషయంపై పలు అభ్యంతరాలు రావడంతో ఆయన వెంటనే స్పందించారు. ఆర్ . నారాయణమూర్తికి పీపుల్స్ స్టార్ ట్యాగ్ లైన్ ఉన్న విషయం తనకు తెలియదని సందీప్ కిషన్ వివరణ ఇచ్చారు. తనకు ట్యాగ్ లైన్స్‌తో ఎలాంటి పనిలేదన్నారు. వాటిని పెద్దగా పట్టించుకోనని తెలిపారు. అయితే, నారాయమూర్తి సినిమాలు చాలా బాగుంటాయని, ఆయనకు తాను కూడా అభిమానినని పేర్కొన్నారు. మజాకా సినిమా కోసం పీపుల్స్ స్టార్ అనే ట్యాగ్ లైన్‌ను తాను పెట్టుకోలేదు. నిర్మాత అనిల్ సుంకర పెట్టారని సందీప్ కిషన్ వివరణ ఇచ్చారు. మజాకా చిత్రంలో సందీప్ కిషన్ – రావు రమేశ్ తండ్రీ తనయుల పాత్రల్లో సందడి చేయనున్నారు. తనయుడు ఒక అమ్మాయితో.. తండ్రి మరో అమ్మాయితో ప్రేమలో పడటం.. సరదాగా సాగే జీవితాల్లో వారికి వచ్చిన సమస్య ఏమిటి? దానిని వారెలా అధిగమించారు? అనే అంశాలతో ఈ సినిమా రూపొందుకున్నట్లు తెలుస్తోంది.





# సమ్మర్ కే జాతకం చెబుతానంటున్న సారంగపాణి

శ్రీదేవి మూవీస్ పతాకంపై సీనియర్ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్న సినిమా 'సారంగపాణి జాతకం' మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో ప్రియదర్శి రూప కొడవాయూర్ జంటగా నటించారు. ఇప్పటికే ఈ సినిమాను విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' ట్రెండ్ అవుతున్నాయి. అలానే టీజర్ కు మంచి స్పందన లభిస్తోంది. 'జెంటిల్ మన్, సమ్మోహనం' చిత్రాల దర్వాత శ్రీదేవి మూవీస్ బ్యానర్ లో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కిస్తున్న మూడో చిత్రమిది. ఈ సినిమాను వేసవి కానుకగా విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తాజాగా తెలిపారు. సినిమా చిత్రీకరణ పూర్తయ్యిందని, డబ్బింగ్ తో పాటు ఇతర పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ సైతం తుదిదశకు చేరుకుందని తెలిపారు. మనిషి భవిష్యత్తు చేతి రేఖల్లో ఉంటుందా? చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు ఈ సినిమా జవాబు ఇస్తుందని, ఇంటిల్లిపాదిని కడుపుబ్బా నవ్వించే సన్నివేశాలు ఇందులో ఉంటాయని మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. వివేక్ సాగర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.



### ఆ స్టార్ హీరోతో 20 నిమిషాల సీన్..

# దెబ్బక్ కెరీర్ మారిపోయింది

యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ లో చిన్న చిన్న సినిమాల్లో కథానాయికగా నటించి మెప్పించింది. ఇండస్ట్రీలోకి వచ్చిన పదేళ్లకు హీరోయిన్ గా సరైన బ్రేక్ సొంతం చేసుకుంది. బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ తో కలిసి చేసిన ఓ 20 నిమిషాల సీన్ ఆమె కెరీర్ ను మలుపు తిప్పింది. దీంతో పాన్ ఇండియా లెవల్లో ఆమె పేరు మారుమోగింది. ప్రస్తుతం ఆమె బీటౌన్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ త్రిప్తి డిమ్రీ. 2023లో విడుదలైన యానిమల్ సినిమాతో ఈ ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన యానిమల్ చిత్రంలో రణబీర్ కపూర్, రష్మిక మందన్నా జంటగా నటించిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ.900 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సినిమాలో రణబీర్, త్రిప్తి డిమ్రీ మధ్య వచ్చే సీన్ ఎంత సంచలనం సృష్టించిందో చెప్పక్కర్లేదు. దీంతో ఆమె పేరు మారుమోగింది. ఈరోజు త్రిప్తి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆమెకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ తారలు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. ఉత్తరాఖండ్‌లోని ఒక చిన్న గ్రామానికి చెందిన తృప్తి ఢిల్లీలో చదువుకుంది. చిన్నప్పటి నుంచి ఆమెకు యాక్టింగ్ అంటే చాలా ఇష్టం. తృప్తి యూట్యూబ్ సృష్టికర్త అని, 'విప్రా డైలాగ్స్' ఛానెల్‌లో పలు ప్రకటనలలో నటించింది. యూట్యూబ్‌లో తన అనుభవాల తర్వాత, ఆమె మోడలింగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఆమె 'యానిమల్' చిత్రంలో బాబీ డియోల్ సోదరుడిగా నటించిన సౌరభ్ సచ్‌దేవా నుండి నటన పాఠాలు నేర్చుకుంది. ఆమె 2017 లో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. సన్నీ డియోల్, బాబీ డియోల్ చిత్రం 'పోస్టర్ బాయ్స్' చిత్రంతో గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత లైలా మజ్ను, బుల్బుల్, కాలా చిత్రాలతో మరింత ఫేమస్ అయ్యింది. యానిమల్ సినిమా ఆమె కెరీర్ మలుపు తిప్పింది. ఇటీవలే భూల్ భూలయ్యా 3 చిత్రంలో నటించింది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R P Publications, #6-3-1880,Vanasthalipuram,Ranga Reddy(Dist),Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50, Shankar palli, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459 , email : prajakshetram1@gmail.com , https://prajakshetram.in , RNI NO. TELTEL/12330